# టైమ్స్ ఆఫ్ వార్త

తెలుగు దినపత్రిక

ఎడిటర్ : మంఖాల దాసు

తెలంగాణ సోమవారం, 28 - జూలై - 2025 సంపుటి : 16 సంచిక : 365 పేజీలు 08 వెల : 6/-




## దమ్ముంటే చర్చకు రా..

### కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ఎపి బిజెపి ఎంపి సిఎం రమేశ్ చేసిన ఆరోపణలు అబద్ధమని చెబుతున్న కెటిఆ ర్ అందుకు దమ్ముంటే బహిరంగ చర్చకు రావాలని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ సవాల్ విసిరారు. ఆదివారం ఇక్కడ మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. 'నేను సవాల్ చేస్తున్నా. .వేదికను ఏర్పాటు చేస్తా..సిఎం రమేశ్‌ను తీసుకొస్తా. ఆధారాలతో సహా వివరిస్తా. డేట్, టైం ఫిక్స్ చెయ్ దమ్ముంటే చర్చకు ' అని సవాల్ చేశారు. 'సిఎం రమేశ్ కూడా ఇదే చెబుతున్న డు కదా? "కవితను జైలు నుండి విడిపిస్తే విలీనం చేస్తామని కెసిఆర్ కొడుకు ప్రతిపాదిస్తే%ొ% బిజెపి ఒప్పుకోలేదు. అది జరగని పని. అవినీ తి, కుటుంబ పార్టీ అయిన బిఆర్ఎస్‌ను విలీనం చేసుకోవడమే ఉండదు" అని తేల్చిచెప్పారు కదా? అని అన్నారు. ముఖ్యమంత్రి పదవికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేకుండా హౌలే, వాడు, నీ బొంద అని కెటిఆర్ మాట్లాడుతున్నాడని మండిపడ్డారు. కనీస సంస్కారం లేకుండా అడ్డగోలుగా మాట్లాడుతున్నాడని అన్నారు. కాంగ్రెసోళ్లకు సిగ్గు లేదు..చేతకాని దద్దమ్మలు వాళ్లు అని వ్యాఖ్యానిం చారు. ప్రధానిని, బిజెపి నేతలను దూషిస్తే ఊరుకునే ప్రసక్తే లేదన్నారు. తమ కార్యకర్తలే నీ సంగతి చూస్తారని కెటిఆర్‌ను ఘాటుగా హెచ్చరించారు. అడ్డగోలుగా సంపాదించిన సొ మ్ముతో బలిసి సోషల్ మీడియా ద్వారా ఇష్టానుసారం రాయిస్తూ తమపై దుష్ప్రచారం చేస్తానంటే ఒప్పుకునే ప్రసక్తే లేదన్నారు. కామారెడ్డి బిసి డిక్లరేషన్ పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చేది అది బిసి డిక్లరేషన్ కాదని ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషన్ బిల్లును తీసుకొచ్చిందని ఆరోపించారు. రాష్ట్రంలో 27 శాతం రిజర్వేషన్లు బిసిలకు అమలవుతున్నాయని, అదనంగా బిసిలకు 5 శాతం రిజర్వేషన్లు ఇస్తూ ఆ ముసుగులో ముస్లింలకు 10 శాతం రిజర్వేషన్లు కల్పిస్తు న్నారని ఆరోపించారు. అంటే తెలంగాణలో వంద శాతం ముస్లింలకు రిజర్వేషన్లు కల్పించబోతోందని మండిపడ్డారు. అట్లాంటప్పుడు అది బిసి డిక్లరేషన్ ఎట్లా అవుతుంది? అది ముమ్మాటికీ ముస్లిం డిక్లరేషనే"అని స్పష్టం చేశారు. బిసి జాబితా నుండి ముస్లింలను తొలగించేదాకా ఆ బిల్లును అడ్డుకుని తీరుతామని స్పష్టం చేశారు. మిగతా 8లో..

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం చారిత్రాత్మకమైందన్నారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో అమలవుతున్న పథకాలు, సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనుల పురోగతిపై డిప్యూటీ సీఎంతోపాటు రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రెండు జిల్లాల కలెక్టర్‌లు దురిశెట్టి అనుదీప్, జితేష్ పాటిల్ సమీక్షించారు. 2 జిల్లాలో వర్షాభావం, గోదావరికి వరదలు వస్తే తీసుకోవాల్సిన చర్యలతోపాటు అభివృద్ధి కార్యక్రమాలు, పథకాలపై అధికారులతో సమగ్రంగా చర్చించారు. కలెక్టర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లాల్లో ప్రస్తుత పరిస్థితులను వివరించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మక 'ఇందిరమ్మ ఇల్లు' పథకంలో నిరుపేదలకు ఇళ్ల నిర్మాణం జరుగుతుందన్నారు. రైతులకు సరిపడా యూరియా, ఎరువులు సరఫరా చేసే బాధ్యత సర్కారుదేనని రైతులు ఆందోళన చెందొద్దన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాకాటి శ్రీహరి మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా తక్కువ ఉన్నదని జరుగుతున్న ప్రచారాన్ని ప్రజలు నమ్మొద్దన్నారు. రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.. అభివృద్ధికి మోడల్‌గా ఉమ్మడి ఖమ్మం జిల్లాను తీర్చిదిద్దే లక్ష్యంతో అధికారులు సమన్వయంతో పని చేయాలని పిలుపునిచ్చారు. భద్రాద్రి-కొత్తగూడెం జిల్లాలో పలు ప్రాంతాలు వర్షాలు, వరదల వల్ల.. ముఖ్యంగా భద్రాచలం వద్ద గోదావరి నదీ ప్రవాహంతో ముంపునకు గురవుతుందన్న తుమ్మల.. ఇటువంటప్పుడు అవాంఛనీయ ఘటనలు జరక్కుండా ఆస్తి, ప్రాణ నష్టం జరక్కుండా అధికార యంత్రాంగం ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ.. ఆగస్టు 15 నాటికి ఇందిరమ్మ డబుల్ బెడ్రూం ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయాలని, ఆగస్టులో శ్రావణ మాసం సందర్భంగా ఇందిరమ్మ ఇళ్ల గృహ ప్రవేశాలు జరిగేలా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూశాఖలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఆహారం వికటించి 65 మందికి అస్వస్థత



### నాగర్ కర్నూల్ జిల్లా జనరల్ ఆస్పత్రికి తరలింపు

### విద్యార్థులకు మెరుగైన వైద్యం అందించాలి :

### మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి

### ఆస్పత్రిలో విద్యార్థుల పరామర్శ

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఉయ్యాలవాడ జ్యోతిరావు పూలే బాలిక గురుకులంలో శనివారం రాత్రి ఆహారం వికటించి 65మందికి విద్యార్థినులు అస్వస్థతకు గురవడంతో వారిని జిల్లా ఆస్పత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. వారిని మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. కాగా, గురుకులంలో శని వారం సాయంత్రం స్నాక్‌తో పాటు రాత్రి భోజనం చేసిన కొద్దిసేపటికే 9 మంది విద్యార్థినులకు కడుపునొప్పి రావడంతో 108కు ఫోన్ చేసి ఆస్పత్రికి తరలించారు. అనంతరం కడుపునొప్పి, వాంతులతో మరో 56 మంది విద్యార్థులూ అస్వస్థతకు గురవడంతో అంబులెన్స్‌లో ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం వారికి వైద్య సేవలు అందిస్తున్నారు. విషయం తెలిసిన వెంటనే నాగర్‌కర్నూల్ ఆర్టీఓ సురేష్ ఆస్ప త్రికి చేరుకొని విద్యార్థినులతో మాట్లాడారు. మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్యసిబ్బందికి సూచించారు.

### ఆస్పత్రిలో విద్యార్థులను పరామర్శించిన మంత్రి జూపల్లి

ప్రభుత్వాస్పత్రిలో విద్యార్థినులను మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యే రాజేష్‌రెడ్డి పరామర్శించారు. విద్యార్థులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆస్పత్రి సూపరింటెండెంట్‌ను అడిగి తెలుసుకున్నారు. అలాగే, అస్వస్థతకు గల కారణాలపై పాఠశాల ప్రిన్సిపాల్, గురుకులాల రీజినల్ కో-ఆర్డినేటర్, జిల్లా విద్యాధికారిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం చికిత్స పొందుతున్న విద్యార్థులతో మాట్లాడి వారి తల్లితండ్రులకు మంత్రి భరోసా ఇచ్చారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మెరుగైన వైద్య చికిత్స అందిస్తామని మంత్రి తెలిపారు. దీనికి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటన మళ్ళీ పునరావృతం కాకుండా చూస్తామని చెప్పారు.

## నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి?



### నీళ్లు ఏపీ సీఎం చంద్రబాబుకు, నిధులు రాహుల్ గాంధీకి,

### నియామకాలు చంద్రబాబు అనుచరులకు..

### కాంగ్రెస్ దోపిడీపై నిలదీస్తాం

### 'స్థానిక' ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలి :

### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం.. పదేండ్ల కేసీఆర్ పాలనలో సుభిక్షంగా ఉందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ ప్రశ్నించారు. ఆదివారం జయశంకర్-భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షులు గండ్ర జ్యోతి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో కేటీఆర్ మాట్లాడారు. నీళ్లు.. ఏపీ సీఎం చంద్రబాబుకు, నిధులు.. ఢిల్లీలోని రాహుల్ గాంధీకి, నియామకాలు చంద్రబాబు అనుచరులకు వెళ్తున్నాయని తెలిపారు. వీటిపై గొంతు విప్పి ప్రశ్నించాల్సింది కేసీఆర్ దళమేనని, కసితో కొడితే అవతలోడి దిమ్మతిరగాలని అన్నారు. ఎన్ని కష్టనష్టాలు ఎదురైనా కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్ర ప్రజల సాగు, తాగునీరు సౌలభ్యం కోసం జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలో మూడేండ్లలో కేవలం రూ. 80వేల కోట్లతో మిగతా 8లో..

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 28-07-2025
2

## బోనాల పండుగకు ముస్తాబవుతున్న ముత్యాలమ్మ గుడి...

### సాంప్రదాయంగా వర్షాకాలంలో బోనాల పండుగ



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

తుంగతుర్తి మండల కేంద్రంలోని ఊరు ముత్యాలమ్మ కు ప్రతి ఏటా శ్రావణమాసంలో విశ్వబ్రాహ్మణులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో మొక్కులు సమర్పించి కొబ్బరికాయలు కొట్టి బోనాలు సమర్పించడం జరుగుతుంది. కావున రజక కులస్తులు అమ్మవారి గుడిని శుభ్రత చేసి అలంకరించడం జరిగింది. ప్రతి సంవత్సరం తొలకరి వర్షాలు బాగా రావాలని వ్యవసాయ దారులు రైతులు గ్రామ ప్రజలు అందరూ సుఖశాంతులతో సంతోషాలతో మెలగాలని ఆ అమ్మవారిని కోరుతూ టెంకాయలు సమర్పిస్తూ కోళ్లను గొర్రెపోతులను అమ్మవారి కానుకగా మొక్కును తీర్చుకుంటున్న పలు గ్రామాల ప్రజలు. ఈకార్యక్రమంలో నారాయణదాసు వెంకటయ్య, అక్కినపల్లి పెంటయ్య, పూసపల్లి వెంకన్న,వడ్లకొండ రాములు,నారాయణ నరసయ్య, అక్కినపల్లి రాములు, పూసపల్లి అంజయ్య, అమనగంటి నగేష్, భద్రయ్య,సత్తయ్య,అంబర్ శీను, నాగరాజు, శివ, మైసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డా.బెల్లయ్య నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి సభ

టైమ్స్ ఆఫ్ వార్త -గాంధారి



పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, గిరిజన భూములకు ఎలాంటి ఆటంకం కలిగించినా సహించేది లేదని లంబాడీ హక్కుల పోరాట సమితి జాతీయ వ్యవస్థాపక అధ్యక్షులు, ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ అన్నారు. కామారెడ్డి జిల్లా గాంధారి మండల కేంద్రంలోని మారుతి ఫంక్షన్ హాల్లో లంబాడీ హక్కుల పోరాట సమితి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షుడు మోతిలాల్ నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర అధ్యక్షులు మూడవత్ రాంబల్ నాయక్, రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.లంబాడీ హక్కుల పోరాట సమితి ఆవిర్భావం, పోరాటాలు.డాక్టర్ బెల్లయ్య నాయక్ మాట్లాడుతూ లంబాడీ హక్కుల పోరాట సమితి 1997 జూలై 1న 'మా తండాలో మా రాజ్యం' అనే లక్ష్యంతో ఆవిర్భవించిందని తెలిపారు.గ్రామాలకు దూరంగా ఉన్న తండాలను గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలనే లక్ష్యంతో 'మేమెంత మందిమో మాకంతా వాటా కావాలి' అనే నినాదంతో పోరాటాలు చేసిందని గుర్తు చేశారు. లంబాడీ హక్కుల పోరాట సమితి పోరాట ఫలితంగా గత కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో 3,000లకు పైగా నూతన గిరిజన గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేసి 'మా తండాలో మా రాజ్యం' లక్ష్యాన్ని సాధించిందని పేర్కొన్నారు.అదేవిధంగా, జనాభా దామాషా ప్రకారం గిరిజనులకు రిజర్వేషన్లు పెంచాలని, 6 శాతంగా ఉన్న గిరిజన రిజర్వేషన్లను 10 శాతానికి పెంచేలా గత ప్రభుత్వంలో సాధించుకున్నామని, ఇది లంబాడీ హక్కుల పోరాట సమితి విజయమని అన్నారు. లంబాడీల భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చడం కోసం లంబాడీ హక్కుల పోరాట సమితి పోరాటంతో ప్రస్తుత ప్రభుత్వం తెలంగాణ అసెంబ్లీలో బిల్లు పాస్ చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపే విధంగా చేసుకుందని వెల్లడించారు.లంబాడీ హక్కుల పోరాట సమితి నిరంతరం లంబాడీ జాతి ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేయడంలో ముందు వరుసలో ఉంటుందని, విద్యార్థులు, ఉద్యోగులు, రైతులు, మహిళల పక్షాన లంబాడీ జాతికి ఏ అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోదని స్పష్టం చేశారు. కామారెడ్డి జిల్లాలో ఫారెస్ట్ భూములకు, రైతులు సాగు చేస్తున్న భూములకు వెంటనే పట్టాలు ఇవ్వాలి.లంబాడీ భాష గోర్ బోలిని భారత రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్లో చేర్చాలి. తండాలను రెవెన్యూ గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయాలి. రాష్ట్ర బడ్జెట్లో బంజారాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలి. లంబాడీ జాతి అభివృద్ధికి తండా డెవలప్మెంట్ బోర్డును ఏర్పాటు చేయాలి. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో, చేవెళ్ల ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్లో గిరిజనులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలి. గిరిజన నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి నిమిత్తం గత ప్రభుత్వం మంజూరు చేసి సబ్సిడీ రుణాలను విడుదల చేయాలి. రాజీవ్ యువ వికాసం పేరుతో గిరిజన కార్పొరేషన్లను నిర్వీర్యం చేసే కుట్రను విరమించుకొని, గిరిజన కార్పొరేషన్ల ద్వారానే ఉపాధి అవకాశాలు కల్పించాలి. రాష్ట్రంలో ప్రత్యేక (గిరిజన) కమిషన్ను ఏర్పాటు చేయాలి. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన లంబాడీ సామాజిక వర్గానికి రాష్ట్ర క్యాబినెట్లో స్థానం కల్పించాలి. గిరిజనులకు జిల్లాను యూనిట్గా తీసుకొని అసెంబ్లీ నియోజకవర్గాలు ఏర్పాటు చేయాలి.తీజ్ పండుగను జాతీయ పండుగగా గుర్తించాలి.తెలంగాణ రాష్ట్రంలో చదువుతున్న గిరిజన విద్యార్థులకు పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ను వెంటనే విడుదల చేయలి. మైదాన ప్రాంతంలో ఐదు ఐటిడిఎలను, బంజారా సేవాలాల్ మహారాజ్, ఆదివాసి కొమరం భీం కార్పొరేషన్, ఎరుకల నాంచారమ్మ కార్పొరేషన్లను ఏర్పాటు చేయాలి. రాష్ట్ర ప్రభుత్వానికి ఏ అవసరం వచ్చినా లంబాడీల భూములు గుర్తుకొస్తున్నాయని, పరిశ్రమలు, ఫార్మా పరిశ్రమలు, ప్రాజెక్టులు, రోడ్ల పేరుతో హైదరాబాద్ చుట్టుపక్కల ఉన్న లంబాడీ భూములను గుంజుకుంటున్నారని, తక్షణమే లంబాడీల భూముల జోలికి రావద్దని డిమాండ్ చేశారు. లంబాడీలపై, లంబాడీ మహిళలపై జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, హత్యలు చేసే వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలి.ఈ కార్యక్రమంలో జాతీయ ప్రధాన కార్యదర్శి కోటి అన్నయ్య, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్ నాయక్, రాణా ప్రతాప్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, వినోద్ నాయక్ రాష్ట్ర కార్యదర్శి, సునావత్ గణేష్ నాయక్ కామారెడ్డి జిల్లా అధ్యక్షులు, కాట్రావత్ బద్రు నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి, మోతిలాల్ నాయక్ గాంధారి మండలం అధ్యక్షులు, పరశురామ్ ప్రధాన కార్యదర్శి, అనిల్, ప్రేమ్ సింగ్, సాకారం, దేవిసింగ్, గబ్బర్ సింగ్ లంబాడీ యువజన విభాగం అధ్యక్షులు, మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.

## అయ్యప్ప ఆలయంలో చిన్నపిల్లలకు ఉచితంగా భగవద్గీత బోధన శిక్షణ తరగతులు...



టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ పట్టణంలోని అయ్యప్ప ఆలయంలో ఆదివారం నాడు చిన్నపిల్లలకు ఉచితంగా భగవద్గీత క్లాసులు అయ్యప్ప సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. 50 మంది పిల్లలు భగవద్గీత క్లాసులకు హాజరై శ్లోకాలు నేర్చుకున్నారు. మాతాజీలు కంకణాల పవిత్ర, నార్ల భాగ్య ఉచితంగా క్లాసులు బోధించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు శంకర్ గురుస్వామి మాతాజీ లను, పిల్లలను అభినందించారు. సంస్కృతి సాంప్రదాయాలు పిల్లలకు నేర్పించి బావి భారత పౌరులుగా తయారు చేయాలని ఆయన కోరారు. చిన్నప్పటినుంచి భగవద్గీత పిల్లలకు నేర్పాలని, పిల్లలకు మనోధైర్యం, బతుకుబాట కలుగుతుందని అన్నారు.

## నర్ర సాయిలు వారి అనుచరులను వెంటనే రిమాండ్ చేయాలి...

### దళిత సంఘాల డిమాండ్..

టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:



బాన్సువాడ నియోజకవర్గం బీర్కూరు మండల కేంద్రంలోని కామప్ప చౌరస్తా కూడలిలో ఆదివారం నాడు దళితసంఘాలఆధ్వర్యంలో రాస్తారోఖో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాల మహానాడు సంఘం డివిజన్ అధ్యక్షులు మల్లూరి సాయిలు మాట్లాడుతూ బీర్కూర్ గ్రామానికి చెందిన నల్లజెరు జ్యోతికి నర్ర సాయిలు న్యాయం చేయాలని, జ్యోతి వారి కుటుంబ సభ్యులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలని, అదేవిధంగా జ్యోతి పై దాడి చేసిన నర్ర సాయిలు, వారి అనుచరులను వెంటనేరి మాండ్చేయాలని, అమ్మాయికి ఆమె కొడుకుకు తగిన న్యాయం అధికారులు చర్యలు తీసుకోవాలనిఈ సందర్భంగా డిమాండ్చే యడం జరిగింది.ఈ కార్యక్రమంలో మాల మహానాడు నసురలాబాద్ మండల అధ్యక్షులు బాల సాయిలు, బీర్కూర్ మాల సంఘం కోరిమె రఘు, సంగేమ్ బాబయ్యా, అడ్ల విశాల్, పిడుగు బస్వంత్, మేదే శ్రీకాంత్ మెంటే శంకర్, నల్లజెరు బాలరాజ్, గైని శివ, పిడుగు వినోద్, మేదే ప్రవీణ్, పిడుగు సాయి, నల్లజెరు నవీన్, నల్లజెరు సాయిబాబా, ముదలక్ష్మణ్, పాడిదేపు గోపి, నల్లజెరు శివ కుమార్, నల్లజెరు బాలయ్య, నల్లజెరు జ్యోతి, సంగేమ్ శ్రీకాంత్, సంగేమ్ నవీన్ లు పాల్గొన్నారు.

## దుబ్బ తండాలో భారీ వర్షాలకు పెంకుటిల్లు ధ్వంసం

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలం, నేరల్ గ్రామ పంచాయతీ పరిధిలోని దుబ్బ తండాలో నివసిస్తున్న మలోత్ మోహన్ అనే వ్యక్తికి చెందిన పెంకుటిల్లు భారీ వర్షాల కారణంగా తీవ్రంగా దెబ్బ తింది. ఇంటి పైకప్పు నుండి నీరు ఇంట్లోకి చేరడంతో నిత్యావసర సరుకులు పూర్తిగా తడిసి పోయాయి. దీంతో మోహన్ కుటుంబం తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటోంది. సమాచారం అందుకున్న వెంటనే, ఏఐబీఎస్ గాంధారి మండల అధ్యక్షులు బొట్టు మోతీరామ్ నాయక్ బాధితుడి ఇంటిని సందర్శించారు. కుటుంబ పరిస్థితిని స్వయంగా చూసి, వారికి తక్షణ ఆర్థిక సహాయం అందించారు.ఈ విషయాన్ని బొట్టు మోతీరామ్ నాయక్ స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే మదన్ మోహన్ సానుకూలంగా స్పందించి, త్వరలోనే మోహన్ కుటుంబానికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు.

## "గత పదేళ్లలో గ్రూప్ రాజకీయాలను, కుల రాజకీయాలకు ప్రోత్సహించలేదు"





### పట్టణ సంఘం, గల్లి సంఘాల అభివృద్ధికి నిధులిచ్చి తోడ్పాటును అందించాను

### ధన్పాల్ సైతం అంతకుమించి సేవలందించేలా వాసవి మాత దీవించాలి

### నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ జిల్లా ప్రతినిధి

గత పది సంవత్సరాలపాటు భారత రాష్ట్ర సమితి పార్టీ ఎమ్మెల్యేగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గంలో ప్రజల సేవలో కుల రాజకీయాలు గాని గ్రూపు రాజకీయాలు గాని ఎన్నడు ప్రోత్సహించలేదని నిజామాబాద్ అర్బన్ మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన పట్టణ ఆర్యవైశ్య సంఘ ఎన్నికల్లో ఒక వర్గానికి అనుకూలంగా నేను ప్రోత్సహించానని అపోహలను సృటించారని, వాటిని నమ్మవద్దని తెలిపారు. నిజామాబాద్ పట్టణ ఆర్య వైశ్య సంఘం, అనుబంధ సంస్తల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే బిగాల మాట్లాడుతూ ఇటీవలే జరిగిన సంఘం ఎన్నికల్లో పోటీదారులు అసెంబ్లీ ఎన్నికలను తలపించేలా ఉత్సాహంగా పోటీ పడ్డారని, విజయం సాధించిన ప్రతి సభ్యునికి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సత్కరించారు. తాను ఎమ్మెల్యేగా ఉన్న గత 10 సంవత్సరాల కాలంలో పట్టణ సంఘం, గల్లి సంఘాల అభివృద్ధికి నిధులు ఇచ్చి ఏంతో తోడ్పాటును అందించానని గుర్తు చేశారు. ప్రస్తుత ఎమ్మెల్యే ధనపాల్ సూర్యనారాయణ గుప్త సైతం అంతకు మించి సంఘ అభివృద్ధికి, నగర అభివృద్ధికి కృషి చేయాలనీ ఆ వాసవి మాత ఆశీర్వాదలు ఎప్పటికి ఉండాలని కోరుకున్నారు. అనంతరం గణేష్ బిగాల నూతన పట్టణ అధ్యక్షుడు ధన్పాల్ శ్రీనివాస్, అనుబంధ సంఘాల అధ్యక్షుడు కన్యకా పరమేశ్వరి మాత ఆలయ కమిటీ అధ్యక్షుడు పాల్తి రవిని, పట్టణ యువజన సంఘం అధ్యక్షుడు మాశెట్టి లిఖిత్, శ్రీ నగేశ్వర ఆలయ అధ్యక్షులు చిన్న వివేకానంద్ ని, మహిళా విభాగం అధ్యక్షురాలు శీతల్ ని, వైశ్య భవన్ కమిటీ అధ్యక్షుడు ఇల్లెందుల సుధాకర్, అవోగా అధ్యక్షుడు కూకుట్ల నవీన్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్త, నూతనంగా ఎన్నికైన ధన్పాల్ శ్రీనివాస్ గుప్తా తో పాటు వివిధ అనుబంధ సంఘాల కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## నేరాల్ తాండలో సిసి రోడ్డు లేక ప్రజల అవస్థలు

### పట్టించుకోని అధికారులు

టైమ్స్ ఆఫ్ వార్త-గాంధారి



గాంధారి మండలం లోని నేరల్ తాండ గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాల ప్రక్కన ఉన్న ఒక కాలనీ వాసులు సీసీ రోడ్డు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాలనీలోకి వెళ్ళాలన్నా, బయటకు రావాలన్నా ప్రజలు జంకుతున్నారు.ముఖ్యంగా వర్షాకాలంలో ఈ కాలనీ దారుణంగా మారుతోంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం, వర్షం పడినప్పుడు కాలనీ పూర్తిగా బురదమయంగా మారిపోతుంది. దీంతో రాకపోకలు నానా అవస్థలు పడుతున్నాయి. అత్యవసర పనుల నిమిత్తం బయటకు వెళ్లాలన్నా, తిరిగి ఇంటికి రావాలన్నా బురదలో నడవాల్సి వస్తుండటంతో కాలనీవాసులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులు తక్షణమే స్పందించి, సీసీ రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరుతున్నారు.

## మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటు



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పాటిగల్లి వినాయక నగర్ మున్నూరు కాపు సంఘం నూతన కార్యవర్గం ఏర్పాటయింది.సంఘం సర్వసభ్య సమావేశంలో ఈ ఎన్నికలను ఏకగ్రీవంగా నిర్వహించారు.వినూతన కార్యవర్గంలో అధ్యక్షునిగా సూదం శ్రీనివాస్,ప్రధానకార్యదర్శిగా మెట్టు సుదర్శన్,ఉపాధ్యక్షులుగా ముత్యాల చిరంజీవి, పడాల భూమయ్య.కోశాధికారిగా చింత కాయల రాజు,సంయుక్త కార్యదర్శిగా ముత్యాల రవీందర్,నేతి కుంట రాజు,ముఖ్య సలహా దారులుగా ఫంగెర శ్రీనివాస్, ఆకుల నరసయ్య, డైరెక్టర్స్ కత్తి అనిల్ కుమార్, దిటి సంతోష్, ప్రచార అధ్యక్షులుగా కొత్త గంగారం, ప్రచార కార్యదర్శి బెజగం రాజు కార్యవర్గంలో ఉన్నారు.

## "శ్రావణమాసంలో ఇంటింటా గాయత్రి యజ్ఞం"

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఆద్వర్యంలో శ్రావణమాసం సందర్భంగా ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నిజామాబాదు నగరంలోని సాయికృప నగర్లో ఉన్న యెర్రగుంట కృష్ణవేణి వంశీ దంపతుల స్వగృహంలో యజ్ఞ కార్యక్రమం చేశారు. సుదర్శన ముని పౌరోహిత్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్వ గాయత్రి యజ్ఞ సమితి అధ్యక్షురాలు గుజ్జ రాజేశ్వరి మాట్లాడుతూ తమ సమితి ఆద్వర్యంలో ప్రతీ యేటా శ్రావణ మాసంలో ఇంటింటా గాయత్రి యజ్ఞ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. యజ్ఞం వల్ల కాలుష్య నివారణ జరిగి వాతావరణ శుద్ధి జరుగుతుందన్నారు. చెట్లను నరకడం, ప్లాస్టిక్ వాడకం వంటి వాటివల్ల ఎన్నో రోగాలు వస్తున్నాయని వాటి నివారణకు యజ్ఞం ఒక మార్గమని ఆమె పేర్కొన్నారు. యజ్ఞం వల్ల ఇంట్లో పరిసరాల్లో రోగక్రిములు నశించడంతో పాటు పవిత్రత ప్రశాంతత లభిస్తుందని రాజేశ్వరి చెప్పారు. ఈ కార్యక్రమంలో విశ్వ గాయత్రి యజ్ఞ సమితి ఇందూరు వ్యవస్థాపక అధ్యక్షుడు బైస లక్ష్మీనర్సయ్య, సభ్యురాలు సులోచన పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com

జనరల్ న్యూస్
GENERAL NEWS

సోమవారం,
28-07-2025



# రెనోవేటెడ్ చర్చ్ ప్రారంభోత్సవం చేసిన బిషప్ పూల ఆంథోని

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని పునీత అన్నమ్మ రెనోవేటెడ్ చర్చ్ ను రోమన్ క్యాథలిక్ ఆర్చ్ బిషప్ హైదరాబాద్ కార్డినల్ పూల అంథోని చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల పునీత అన్నమ్మ చర్చ్ దశాబ్దాల క్రితం నిర్మించారు.ఇందులో ఎన్నో కుటుంబాలు పూజలు నిర్వహిస్తుంటారు అయితే చర్చ్ కొంత పురాతన స్థితికి చేరి శిథిలావస్థలో ఉన్నందున స్థానిక విచారణ గురువు పారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ జోసఫ్ మాదాను ఆధ్వర్యంలో ప్రత్యేక నిధులు సమకూర్చి తిరిగి ఆ చర్చ్ ను అధునాతన హంగులతో తీర్చిదిద్దారు.స్థానిక విచారణ సంఘ సభ్యుల సహకారాల విరాళాలతో ఈ చర్చిని పునరుద్ధరించారు.ప్రవేశ ద్వారం వద్ద తంకచన్ జోసెఫ్ నామకర్థం సెంట్ ఆల్ఫోన్స స్కూల్ తరపున లీసమ్మ డొనేట్ చేసిన మరియా మాత విగ్రహాన్ని,అమల మేరీ,అబ్రహం కుమారుడైన ఓ. నెల్సన్ స్మారకార్థం రోమియో అలెగ్జాండర్ డొనేట్ చేసిన ఇన్ఫాంట్ జీసస్ విగ్రహాన్ని, నూతనంగా నిర్మించిన మదర్ మేరీ విగ్రహాన్ని ఆరోకియా శీలి కుమారుడైన రోమియో అలెగ్జాండర్ డొనేట్ చేసిన ఈ విగ్రహాన్ని బిషప్ తో పాటు వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ఫాదర్లు, స్థానిక ఫాదర్ జోసఫ్ మాదానుతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రతిష్టాత్మ కంగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కౌన్సిల్ సభ్యులు బాలస్వామి, ఆగ్నేష్ జోసఫ్, మైకెల్, లూర్ద్ రెడ్డి, హరి విన్సెంట్, డొమినిక్ సావియో, పద్మరావు, అగస్టీన్, సరిత పోలిన్ మేనేజెస్, ప్రశాంత్, రోమియో అలెగ్జాండర్, జాఫ్సన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు

## రాష్ట్రస్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సులో జిల్లా నాయకులు




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ పిఎన్ఆర్ గార్డెన్స్ లో టిఆర్ఎస్వి రాష్ట్ర స్థాయి తెలంగాణ విద్యార్థి సదస్సులో నిజామాబాదు అర్బన్ నగర అధ్యక్షుడు రంగు సీతరామ్, ప్రధాన కార్యదర్శి మధుకర్ రెడ్డి, మహేష్,శ్రీకాంత్,నిఖిలేష్,చింటూ,అభి పాల్గొన్నారు. ఈ సదస్సులో తెలంగాణకు జరుగుతున్న అన్యాయం గురించి, కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేయకపోవడం, బనకచర్ల ప్రాజెక్టు కడితే తెలంగాణ జరిగే అన్యాయం, ఈ ప్రభుత్వం చేస్తున్న మోసాలు ప్రజలలోకి తీసుక వెళ్ళాలని,రాబోయే రోజుల్లో తిరిగి టిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుక రావడానికి విద్యార్థులు కీలకంగా వ్యవహరించాలని, కేటీఆర్, హరీష్ రావు పిలుపునిచ్చారు.

## కామారెడ్డి బహుజన అలాయ్ బలయ్ సభ కి బోర్లం నుంచి భారీగా తరలిన అంబేద్కర్ సంఘం నాయకులు



టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

కామారెడ్డి కళాభారతిలో ఆదివారంనాడునిర్వహిస్తున్నటువంటిరాజ్యాంగపరిరక్షణబహుజన అలైబలై సభ కోసం బోర్లం గ్రామం నుంచి అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహులు, అంబేద్కర్ సంఘం డివిజన్ ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు ఆధ్వర్యంలో భారీ ఎత్తున తరలి వెళ్లారు. బోర్ల అంబేద్కర్ సంఘం నాయకులు జగ్గా ఆనంద్, డి. రాజ్ కుమార్, మాల సంఘం అధ్యక్షులు బేగరి కొత్తపల్లి సాయిలు, మాల మహానాడు పోతురాజు సాయిలు, గుజ్జరీ గంగారం, మన్నె సురేష్, కుమ్మరి గంగారం, బేగరి సాయిలు, మోచి గంగారం, గౌరీ శ్రీహరి,తదితరులు, తరలివెళ్లారు.షబ్బీర్ అలీని సన్మానించిన దళిత సంఘాల నాయకులు..కామారెడ్డి కళాభారతి ఆడిటోరియంలో జరిగినఅలాయ్ బలైకార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్సీఎస్టీ మైనారిటీ శాఖల ప్రభుత్వసలహాదారు మమ్మద్ షబ్బీర్ అలీని సభ వేదిక మీద మర్యాదపూర్వకంగా కలిసిన ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘ బాన్సువాడ డివిజన్ఉపాధ్యక్షులు మన్నే చిన్న సాయిలు రాజ్యాంగ పరిరక్షణ అలై బలయ్ కి హాజరై ప్రసంగించినందుకు కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

-ఎస్సై ఆంజనేయులు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

వర్షాలు పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని ఎస్సై ఆంజనేయులు సూచించారు. వ్యవ సాయ బావల వద్ద వెళ్లే రైతులు కరెంటు పట్ల పలు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. శిథిలావస్థలో ఇళ్లలో ఎవరు ఉండవద్దని, ద్విచక్ర వాహన దారులు రోడ్డుపై తిరగ వద్దని, మండ లంలో ఎక్కడైనా సమస్యలు వెంటనే పోలీసులకు సమాచారం అందించా లన్నారు.

## కూలిన ఇల్లు



టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

భిక్కనూర్ మండలంలోని పెద్ద మల్లారెడ్డి గ్రామానికి చెందిన చేవెళ్ల (బంజ) రాజు ఇల్లు వర్షానికి కూలిపోయింది. గత నాలుగు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా ఇంటి పైకప్పు కూలిపోయినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఆ సమయంలో ఇంట్లో ఎవరు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పింది. ప్రభుత్వం తమను ఆదుకుని, తక్షణమే ఆర్థిక సాయం అందించాలని రాజు అధికారులు వేడుకున్నారు.

## కంకర లారీ బోల్తా...




టైమ్స్ ఆఫ్ వార్తు బాన్సువాడ:

బాన్సువాడ నియోజకవర్గం పరిధిలోని పోతంగల్ చెక్పోస్ట్ వద్ద కంకర లారీ బోల్తా పడింది. బీర్కూరు నుంచి కోటగిరి మండలం ఎత్తోండకు వెళుతున్న ఈ లారీ అదుపుతప్పి బోల్తా కొట్టింది. వీల్ బ్రేక్ పని చేయకపోవడంతో 33 కెవి,11 కివి,విద్యుత్ స్తంభాలను ఢీ కొట్టి విరిగి పోయాయి. అదృష్టవశాత్తు డ్రైవర్ చాంద్ పాషకు గాయాలు కాలేదు.గతంలోనూ ఇక్కడ ప్రమాదాలు జరిగాయని, కల్వర్టుకు సైడ్ వాల్స్లేకపోవడమే కారణమని స్థానికులు చెప్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి అందరి సహకారం అవశ్యం...



బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి...



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పిలుపునిచ్చారు.ప్రభుత్వ పాఠశాలల్లో సౌకర్యాలను తమ ప్రభుత్వం మెరుగుపరుస్తుందని ఆయన హామీ ఇచ్చారు.రెంజల్ మండలం నీలా ఉన్నత పాఠశాల హెడ్మాస్టర్, పీఆర్టీయూ ఉమ్మడి జిల్లాల మాజీ అధ్యక్షుడు, పీఆర్టీయూ అసోసియేట్ అధ్యక్షుడు ఇల్తేపు శంకర్ ఈ నెల 31న స్వచ్ఛంద పదవీ విరమణ పొందనున్నారు. ఎడపల్లి మండల కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లో ఆయనకు ఉద్యోగ విరమణ మహోత్సవ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డితో పాటు పీఆర్టీయూ జిల్లా, పలువురు ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ... విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దేది ఉపాధ్యాయులేనని, సమాజంలో ఉన్నత స్థాయిలో ఉండాలన్నా ఉపాధ్యాయులే ముఖ్య కారణమని అన్నారు. రైతులు, ప్రభుత్వానికి టీచర్లు రెండు కళ్లలాంటి వారని, దేశ భవిత వారి చేతుల్లోనే ఆధారపడి ఉంటుందని తెలిపారు.ఎన్నో ఒడి దుడుకులు ఎదుర్కొంటూ బాధ్యతాయుతంగా పనిచేస్తూ విద్యార్థులకు విద్యాబోధన చేస్తూ పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయులకు ప్రత్యేకమైన వ్యక్తిత్వం ఉందని వారు పేర్కొన్నారు. గదుల కొరత ఉన్నప్పటికీ, ప్రైవేట్ విద్యాసంస్థలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని, ప్రభుత్వం కూడా విద్యా ప్రమాణాల మెరుగుకు కృషి చేస్తుందని వక్తలు అన్నారు. ఇల్తేపు శంకర్ 7మండలాల్లో పనిచేయడమే కాకుండా పీఆర్టీయూ యూనియన్లో రాష్ట్ర స్థాయి పదవులు పొంది, ఉపాధ్యాయుల సమస్యలపై గళమెత్తి వాటి పరిష్కారానికి విశేష కృషి చేసి మంచి పేరు సంపాదించారని ప్రశంసించారు. స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పొందిన సందర్భంగా శంకర్ తన శేష జీవితాన్ని సేవా కార్యక్రమాలతో పాటు కుటుంబ సభ్యులతో ఆనందంగా, సంతోషంగా గడపాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా శంకర్ ను పలువురు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పీఆర్టీయూ నాయకులు,మాజీ సర్పంచులు,మాజీ ప్రజా ప్రతినిధులు,పాఠశాలల యాజమాన్యాలు శాలువలతో, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అంతకుముందు విద్యార్థులు చేసిన నృత్యాలు చూపరులను అలరించాయి.ఈకార్యక్రమంలో పీఆర్టీయూ రాష్ట్ర అధ్యక్షులు గుండు లక్ష్మణ్, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కాంగ్రెస్ నాయకులు తాహిర్ బిన్ హందాన్, మానాలమోహన్ రెడ్డి, గడుగు గంగాధర్, నగేష్ రెడ్డి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ దాదన్న గారి విఠల్, రాష్ట్ర నాయకులు వంగ మహేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కిషన్, కామారెడ్డి జిల్లా అధ్యక్షులు కుశాల్, పీఆర్టీయూ నాయకులు జలంధర్, వెంకటేశ్వర్ గౌడ్, ఎంబెల్లి శంకర్, సోమలింగం,కిషోర్, హనుమంతు, వివిధ మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,ఇతర నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సేవాదళ్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలో జాతీయ జెండా ఎగరవేసిన బండి రమేష్..

కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుంది..

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ లోని హేమ దుర్గా పార్టీ కార్యాలయంలో కూకట్ పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి వైస్ ప్రెసిడెంట్ కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష కాంగ్రెస్ పార్టీ కంఠంలో భాగం అయినటువంటి సేవాదళ్ ఆధ్వర్యంలో మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కూకట్ పల్లి నియోజకవర్గంలో జాతీయ జెండా ఎగరవేయడం జరిగింది.ఈ సందర్భంగా బండి రమేష్ గారు మాట్లాడుతూ ఇది ఆనాదిగా కాంగ్రెస్ పార్టీ నాటి నుంచి నేటి వరకు సేవాదళ్ ఆధ్వర్యంలో ప్రతినెల చివరి ఆదివారం,ఈ కార్యక్రమం చేసుకోవడం ఆనవాయితీ ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం కాంగ్రెస్ పార్టీ ఏకంగా ఉండి చిన్నపిల్లల దగ్గర నుంచి పెద్దల వరకు కూడా కాంగ్రెస్ పార్టీకి సంబంధించినటువంటి అన్ని విషయాలను ప్రజలకు చేరవేయాలని ప్రజలను సంఘటితం చేయాలని ప్రజలు అంతా ఏకవంతంగా ముందుకు సాగాలి.భారతదేశం అంతా కూడా ఏకధాటిగా కలిసిమెలిసి ఉండాలి.కులమత వర్గాలకు అతీతంగా అన్ని వర్గాలు అన్ని మాతాలు అన్ని ప్రాంతాలు మమేకమై దేశమంతా ఏకమై ముందుకు సాగాలని నాటి కాంగ్రెస్ ప్రజలు ఇచ్చిన దాన్ని దృష్టి పెట్టుకొని ఈనాటి వరకు సేవాదళ్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీ జెండా పేద ప్రజలకు అజెండా పేద ప్రజలకు ఎప్పుడు అండగా ఉంటుందని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీలో పని చేసే ప్రతి కార్యకర్త కాంగ్రెస్ పార్టీ ప్రతి అభిమాని ప్రతి నాయకుడు పేద ప్రజలకు అండగా ఉండాలని మన దేశంలో కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా రమేష్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవ దళ్ టిపిసి జనరల్ సెక్రెటరీ డిస్టిక్ ఇంచార్జ్ ఎండి వాజిద్ పాషా,సేవాలాల్ స్టేట్ సెక్రటరీ జే.మధు, సేవాదళ్ స్టేట్ సెక్రటరీ బొట్టు .శ్రీను, సేవాదళ్ నాయకులు అంజిద్ అలీ, ఎండి యూసఫ్ పాషా, గౌస్ భాయ్, సదత్ అక్రమ్ భాయ్, జిహెచ్ఎంసి ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, ఏ బ్లాక్ అద్యక్షులు నాగిరెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు తూము వేణు,కాంగ్రెస్ పార్టీ సీరియల్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు, కంటెస్టెడ్ కార్పొరేటర్ గంధం రాజు,ఏ ఏం సి వైస్ చైర్మన్ ప్రకాష్, బీసీ సెల్ చైర్మన్ తూము సంతోష్, ఏఎంసి కూకట్ పల్లి మార్కెట్ డైరెక్టర్ అయాజ్, ఏఎంసీ బోయిన్పల్లి మార్కెట్ డైరెక్టర్ అస్లాం, యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ ఎండి సలీం,శివ చౌదరి,నయీం, సాయిరాం,రమణ,శ్రావణ్,వాసు,బి బ్లాక్ మహిళా అధ్యక్షురాలు ఏం.సంధ్య,సాయి తులసి పాల్గొన్నారు..

## "ఉపాధ్యాయులు నిస్వార్థంగా పనిచేసే వర్గం"

ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి

తపస్ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా గురుపూజోత్సవం



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

సమాజంలో ఉపాధ్యాయులు నిస్వార్థంగా పనిచేసే వర్గం అని ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి అన్నారు. తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) ఆధ్వర్యంలో వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకొని గురు పూర్ణిమ సందర్భంగా నిజామాబాద్ నగరంలోని భాస్వా గార్డెన్ లో గురుపూజోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని 33 మండలాల నుంచి ఒక ఉపాధ్యాయున్ని గుర్తించి సన్మానించారు. అదేవిధంగా ప్రతి కేజీబీవీ మోడల్ స్కూల్ పాఠశాల నుంచి సైతం ఒక్కొక్కరిని సన్మానించారు. సన్మాన గ్రహీతలను ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి చేతుల మీదుగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులు నిస్వార్థంగా పనిచేసే వర్గమని కొనియాడారు. ఉపాధ్యాయ సమస్యలు పట్ల నిరంతరం పోరాటం చేయడానికి తాను ముందు ఉంటానని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పరలి కృష్ణవేణి, బట్టు బద్రీనాథ్, రాష్ట్ర బాధ్యులు రామకృష్ణారెడ్డి, కీర్తి సుదర్శన్, గాండ్ల వరప్రసాద్, కర్నె శంకర్, జిల్లా రాష్ట్ర మండల బాధ్యులు పాల్గొన్నారు.

## బిల్డర్ అనిల్ ను సన్మానించిన బిషప్ పూల ఆంథోని



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల సెయింట్ ఆన్స్ చర్చ్ కు సంబంధించిన ఫాదర్ హౌస్ ను కార్డినల్ బిషప్ రెవరెండ్ పూల ఆంథోనీ ఆయనను ఘనంగా సన్మానించారు. చర్చి ప్రాంగణంలో నూతనంగా నిర్మించిన ఫాదర్ హౌస్ ను మంచి నాణ్యతతో పాటు అనతి కాలంలోనే నిర్మాణం పూర్తి చేసినందుకు ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా సెయింట్ ఆన్స్ పారిస్ ప్రీస్ట్ రెవరెండ్ ఫాదర్ జోసఫ్ మాదాను ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో చర్చ్ కౌన్సిల్ సభ్యులు బాలస్వామి, ఆగ్నేష్ జోసఫ్, మైఖేల్, లూర్ద్ రెడ్డి, హ్యారి విన్సెంట్, డొమినిక్ సావియో, పద్మరావు, అగస్టీన్, సరిత పోలిన్ మేనేజెస్, ప్రశాంత్, రోమియో అలెగ్జాండర్, జాఫ్సన్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

since 2007
# టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
28-07-2025
4

## “ఆర్యవైశ్య పట్టణ సంఘం ఎన్నికల్లో ధర్మం గెలిచిందనేందుకు ఎటువంటి సందేహం లేదు”

**1944లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఘనమైన చరిత్ర ఉంది**

**అన్నదానం నుంచి విద్య, వైద్యం, ఆధ్యాత్మిక రంగాల సేవలో ఆర్యవైశ్యులు ముందుంటారు**

**సంపద సృష్టించడంలో 80% పన్ను చెల్లిస్తూ ప్రభుత్వ పథకాల్లోనూ మన సేవ ఉండటం గర్వకారణం**

**ఆర్యవైశ్యులు అన్ని రంగాలతో పాటు రాజకీయంగా ఎదగాలి**

**విజయోత్సవ ఆత్మీయ సమ్మేళనంలో అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

ఆర్యవైశ్య పట్టణ సంఘం, సంబంధిత అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మమే గెలిచిందనడంలో ఎటువంటి సందేహం లేదని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ గుప్తా అన్నారు. నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని ఆర్మూర్ రోడ్డు లో గల శ్రీరామ గార్డెన్ లో నిర్వహించిన ఆర్య వైశ్య పట్టణ సంఘం, అనుబంధ సంఘాల విజయోత్సవ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్య నారాయణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్యవైశ్య పెద్దలు, అధ్యక్షకార్యదర్శులు ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు 1944లో స్థాపించిన ఆర్యవైశ్య సంఘానికి ఒక ఘనమైన చరిత్ర ఉందన్నారు. ఆర్య వైశ్యులు అంటేనే సమాజంలో సేవకు మారు పేరుగా అన్నదాన కార్యక్రమాల నుంచి విద్య, వైద్యం, ఆధ్యాత్మికంగా అన్ని రంగాలలో సేవలందించడంలో ముందుంటారన్నారు. సంపద సృష్టించడంలో కూడా ముందుంటూ 80% పన్నులను ప్రభుత్వాలకు చెల్లెస్తున్నారని, ప్రభుత్వాలు ఇచ్చే ఉచిత పథకాల్లో కూడా మన సేవ ఉన్నందుకు గర్వాంగా ఉందన్నారు. అన్నిరంగాలలో ముందున్న మనం ఒక రాజకీయ రంగంలో వెనుక పడి పోతున్నామని, రాజకీయంగా కూడా ఆర్యవైశ్యులు ఎదగాలని, ప్రభుత్వ ఏర్పాటులో మనం కీలక పాత్ర పోషించాలని అన్నారు. స్వాతంత్రం వచ్చి 76 సంవత్సరాలు అయినా అగ్రవర్ణాల పేదల అభివృద్ధి గురించి ఏ నాయకుడు ఆలోచించలేదని, బిజెపి మోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత అగ్రవర్ణంలో ఉన్న పేదల గురించి ఆలోచించి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ 10% కల్పించిన ఘనత మోదీకి, బిజెపి పార్టీకే దక్కుతుందన్నారు. ఆర్యవైశ్య పట్టణ సంఘం దాని అనుబంధ సంఘాల ఎన్నికల్లో ధర్మం గెలిసింది అనడానికి ఎటువంటి సందేహం లేదన్నారు. ధర్మాన్ని నిలబెట్టేందుకు అప్పుడు కురుక్షేత్ర యుద్ధం జరిగితే ఇప్పుడు ప్రజాస్వామ్యంలో ప్రజల చేత, ప్రజల కొరకు జరిగిన ఆర్యవైశ్య సంఘం ఎన్నికల్లో ధర్మం నిలపడి గెలిచింది అనేది వాస్తవం అన్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా జరిగిన ఈ ఆర్యవైశ్య పట్టణ సంఘ ఎన్నికల గురించి కొంత మంది ఎక్కువ ఆలోచిస్తున్నారని, ఆలా అలోచించి చివరికి నవ్వులపాలు కావద్దని విజ్ఞప్తి చేసారు. ఓటమిని అంగీకరించడం కూడా విజయానికి తొలిమెట్టు అవుతుందని, దానికి తనే నిదర్శనం అని తెలియజేసారు. నూతనంగా గెలిచిన వారందరిని అభినందిస్తూ ఈ గెలుపుతో తమ బాధ్యత మరింత పెరిగిందనే విషయం నూతన అధ్యక్ష కార్య వర్గం గుర్తుపెట్టు కోవాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయడంలో,సంఘ అభివృద్ధిలో కృషి చేయాలనీ విజ్ఞప్తి చేసారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా, మాజీ మున్సిపల్ చైర్మన్ ముక్క దేవేందర్ గుప్తా, ఆర్య వైశ్య పట్టణ సంఘం అధ్యక్షుడు ధన్ పాల్ శ్రీనివాస్ గుప్తా,ప్రధానకార్యదర్శి ఇల్లేందుల ప్రభాకర్, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, సంఘ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## దోమల మోత...ప్రజలకు వెత...?

**ఇండ్లలో ఉండలేక...వీధుల్లో తిరగలేకపోతున్నామని అని ప్రజల ఆవేదన...**

**మురికి నీరు గుంటలలో చేరి దోమలతో గ్రామస్తుల గగ్గోలు...**

**చూసి చూడనట్లు చోద్యం చూస్తున్న మండల అధికారులు**

**తక్షణమే బుడద గుంటలను పూడ్చి వేయాలి...**



టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి(పోతరాజు వెంకన్న)

జాజిరెడ్డిగూడెం మండల పరిధిలోని అర్వపల్లి గ్రామపంచాయతీ పరిధిలో దోమల బెడద తీవ్ర రూపం దాల్చింది దోమల మోతతో స్థానికులతో పాటు వ్యాపారులు కూడా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఇంటి పన్నులు విధిగా వసూలు చేస్తున్న అధికారులు దోమల నివారణకు మాత్రం ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం లేదని ప్రజల నుంచి తీవ్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో ప్రతినెల క్రమం తప్పకుండా నిర్వహించిన దోమల ఫాగింగ్ నిలిచిపోయింది. దీంతో దోమల సంఖ్య రోజురోజుకు విపరీతంగా పెరిగిపోతుంది మురికి కాలువలలో బ్లీచింగ్ పౌడర్ చల్లడం లేదు దోమలు విపరీతంగా పెరిగి వర్షాకాలంలో దోమలతో గ్రామ ప్రజలు తట్టుకోలేని స్థితిలో అనారోగ్యంతో జేబులు చిల్లు, అయినా జ్వరము తామర దగ్గు ప్రజలకు హానికారంగా ఉందని దోమలతో ఇబ్బందులు పడుతున్నామని ఎన్నోసార్లు పత్రికల్లో వచ్చినప్పటికీ గ్రామపంచాయతీ సిబ్బంది చూసి ఉన్నట్లుగా వ్యవహరిస్తున్నారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కావున తక్షణమే వర్షాకాలంలో నీటి గుంటలలో దోమల బెడద లేకుండా దోమల ఫాగ్ చేసి బ్లీచింగ్ పౌడర్ చల్లి మురికి కాలువలను శుభ్రం చేయాలని వీధులలోని గుంటలలో బుడద గుంటలను పూడ్చి వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు. లేనియెడల ఎంపీడీవో ఆఫీసు ముందు ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. తక్షణమే జిల్లా అధికారులు స్పందించి మా గ్రామంలోని వీధులను గుంటల మాయం లేకుండా బుడదగుంటలను బూడిది వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## దేశ వ్యాప్తంగా బీసీ కులగణనకు సహకరించాలి

## జహీరాబాద్ ఎంపీ సురేష్ కుమార్ శెట్కర్..



టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఢిల్లీ లో జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్శెట్కర్ ఆదివారం నాడు మాట్లాడుతూ బీసీ కులగణన అవసరాన్ని కేంద్రానికి స్పష్టంగా తెలియజేశారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి , తెలంగాణ ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి చెప్పారు బీసీల జనాభాకు తగిన ప్రాతినిధ్యం లభించాలంటే, కులగణన అత్యవస రమని. ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, నేత శ్రీ రాహుల్ గాంధీ ఆధ్వర్యంలో ఢిల్లీలో జరిగిన సమావేశంలో “ఎంత జనాభా ఉందో, అంత హక్కు ఉండాలి” అనే నినాదాన్ని నడిపిస్తూ, దేశానికి రోల్ మోడలా తెలంగాణ రాష్ట్రాన్ని పేర్కొన్నారు. తెలంగాణ బీసీ మంత్రి పొన్నం ప్రభాకర్ ఆధ్వర్యంలో రాష్ట్ర క్యాబినెట్ లో 42% బీసీ రిజర్వేషన్ బిల్లుకి ఆమోదం లభించింది. రాష్ట్రంలో ఉన్న 56% బీసీ జనాభాకి తగిన ప్రాతినిధ్యం కోసం ఈ బిల్లు కేంద్రం రాష్ట్రపతికి పంపబడింది. సురేష్ శెట్కర్ ఈ సందర్భంగా స్పష్టంగా చెప్పారు. కేంద్రంబీసీబిల్లునుఆమోదించేందుకు తెలంగాణ నుంచి ఉన్న ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరు మంది బిజెపి ఎంపీలు, కాంగ్రెస్ ఎంపీలు కలిసి ఒత్తిడి తెచ్చే బాధ్యత తీసుకోవాలని కోరారు. అలాగే, అవసరమైతే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ని కలిసి, రాష్ట్రపతికి నివేదించి, హైకోర్టు గడువు లోపు బిల్లు ఆమోదం చేయించాలి. తద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో 42% బీసీ రిజర్వేషన్లనుఅమలుచేయగలమని తెలిపారు. ఇక నిన్న జరిగిన విలేకరుల సమావేశంలో బీజేపీ మెదక్ ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూకులగణన, బీసీ రిజర్వేషన్లు, కేంద్ర నిధుల అంశాలపై తమ పార్టీ చర్చకు సిద్ధంగా ఉందని స్పష్టం చేశారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**ఏడుగురు పేకాట రాయుళ్ల అరెస్ట్**

**38,150 రూపాయల నగదు, 6 సెల్ ఫోన్లు,**

**రెండు ద్విచక్ర వాహనాలు స్వాధీనం**



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలోని శాంతి నగర్ లోని శివ అనే వ్యక్తి ఇంట్లో పేకాట ఆడుతున్నారనే విశ్వస నీయ సమాచారం మేరకు పేకాట స్థావరంపై పట్టణ పోలీసులు దాడి చేసి, పేకాట రాయుళ్లను అదుపులోకి తీసుకోవడం జరిగిందని పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ తెలిపారు. ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఏడుగురు వ్యక్తులను అదుపు లోకి తీసుకోగా, వారి వద్ద నుండి 38,150 రూపాయల నగదు, 6 మొబైల్ ఫోన్ లు, రెండు ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకుని, వాటి సీజ్ చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా తన నివాసంలో పేకాట ఆడేందుకు అనుమతి ఇచ్చి, వారి నుండి కమిషన్ వసూలు చేస్తున్న ఇంటి యజమాని శివ పై సైతం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అరెస్టు అయిన వారిలో పట్టణంలోని పాలచెట్టు ఏరియాకు చెందిన కట్టా దుర్గారావు, బెల్లంపల్లి పట్టణంలోని బూడిదగడ్డ బస్తీకి చెందిన దాసరి నర్సయ్య, పట్టణంలోని విద్యానగర్ కు చెందిన పుడమ శివ, విద్యానగర్ కు చెందిన గరిక కుమార్, రామన్ కాలనీ కి చెందిన మేకల రాజశేఖర్, మారుతి నగర్ కు చెందిన కట్టా రమణ, విద్యానగర్ కు చెందిన తన్నీరు రవి లు కలరు. పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నామని తెలిపారు. పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాలతో అక్రమ, అసాంఘిక కార్యాలయాలపై నిఘా పటిష్టం చేసి, పక్కా సమాచారంతో దాడులు నిర్వహిస్తున్నామన్నారు. ఈ ఆపరేషన్ లో చాకచక్యంగా వ్యవహరించి నిందితులను పెట్టుకున్న పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, ఏఎస్ఐ మిలింద్ కుమార్, కానిస్టేబుల్ లు శ్రీనివాస్, రాకేష్, విశ్వనాథ్, కృష్ణ, చైతన్య లను మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి అభినందించారు.

## బోర్గం గ్రామ అభివృద్ధికి 60 లక్షలు మంజూరు



టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.

మాక్లూర్ మండలం బోర్గం (కె )గ్రామ అభివృద్ధికి 60 లక్షలు కేటాయించినట్లు కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఆర్మూర్ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, పొద్దుటూరి వినయ్ కుమార్ రెడ్డి మండల అభివృద్ధి పనుల కార్యక్రమంలో భాగంగా పర్యటిస్తూ, బోర్గంకె గ్రామానికి చేరుకున్నారు. ఈ సందర్భంగా గ్రామంలో గల స్మశాన వాటిక రోడ్డుకి మరియు మిగితా రోడ్లపనులకు 60 లక్షల రూపాయలు మంజూరు చేశారు. ఈ సందర్భంగా వినయ్ రెడ్డిని, మాక్లూర్ సొసైటీ ఛైర్మెన్ ని షాలువాతో సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. వీరి వెంట గ్రామ పెద్దలు గుగ్గిలం రాజేశ్వర్ గౌడ్, దొడ్డి మోహన్, మట్ట రాంచందర్, నాడాపురం నాగేష్, తడకల నవీన్,కాంగ్రెస్ ముఖ్యనాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## “జేసీఐ శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి”



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

హైదరాబాద్ లో జోన్ 12, హైదరాబాద్ నవ వారి ఆధ్వర్యంలో ఈనెల 25 నుంచి 27 వరకు నిర్వహించిన జేసీఐ స్పీచ్ క్రాఫ్ట్ - 2.0 శిక్షణ శిబిరానికి తేజస్వి తిరునగరి హాజరు అయ్యారు. జేసీఐలో ట్రైనర్ గా అవడానికి ఈ శిక్షణ తప్పనిసరి హాజరై ఉండాలని, ఈ శిబిరంలో 30 సభ్యులకు మాత్రమే అనుమతి ఉంటుంది. పైలెట్ (ట్రైనర్) గా నేషనల్ ట్రైనర్ డాక్టర్ శివ సత్య నారాయణ, కో పైలెట్ లు గా నేషనల్ ట్రైనర్ లు డాక్టర్ శ్రీ చందన, సత్యవాణి శిక్షణ నైపుణ్యాలపై శిక్షణ ఇచ్చారు. తేజస్వి తిరునగరి తండ్రి జేసీఐ ఇందూర్ పూర్వ అధ్యక్షునిగా వ్యవహరించారు. ప్రస్తుతం ఆయన మోటివేషనల్ శిక్షణుడిగా సేవలందిస్తున్నారు. తేజస్వి రాసిన “ది పర్సూట్ ఆఫ్ హ్యాపీనెస్” పుస్తకాన్ని ట్రైనర్ లకు అందించారు. అనంతరం ట్రైనర్లు తేజస్విని అభినందించారు. ఈ కార్యక్రమంలో జోన్ 12 అధ్యక్షుడు చతుర్వేది, పూర్వ జోన్ అధ్యక్షుడు డాక్టర్ రవికాంత్, నల్ల సంతోష్ అతిథులుగా హాజరయ్యారు. ఉపాధ్యక్షులు సంకీత్ జైన్, జోన్ డైరెక్టర్ (శిక్షణ విభాగం) నార్లపురం రాజు, కార్యక్రమ చైర్మన్ వజ్జ మహేందర్, ట్రైనర్ రఘునందన్, హోస్ట్ అధ్యక్షురాలు స్వప్న అరెల్లి, రెండు ఉభయ తెలుగు రాష్ట్రాల సభ్యులు పాల్గొన్నారు.

## 10కే రన్ లో గణేష్ కు సిల్వర్ మెడల్

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్



రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన 10 కిలోమీటర్ల పరుగు పందెంలో నిజామా బాద్ జిల్లా కేంద్రానికి చెందిన యెలమంచిలి గణేష్ సిల్వర్ మెడల్ సాధించాడు. సిద్దిపేట్ మాస్టర్ అథ్లెటిక్స్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన హాఫ్ మారథాన్ లో భాగంగా జిల్లాకు చెందిన గణేష్ 50 ఏళ్లపై వయసు కేటగిరీలో ప్రాతినిధ్యం వహించాడు. ఇందులో భాగంగా నిర్వహించిన ఈ పోటీ లలో 10 కిలోమీటర్ల పరుగు పందాన్ని 59 నిమిషాలలో పూర్తిచేసి ద్వితీయ స్థానాన్ని దక్కించు కొని సిల్వర్ మెడల్ అందుకున్నాడు. ఈ సందర్భంగా పలువురు ఆయనను అభినందించారు.

## మేము సైతం ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత




టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని యాపల్ ప్రాంతానికి చెందిన జవాజి శ్రీనివాస్ కుమారుడు శ్రీశాంత్ బ్రెయిన్ ట్యూమర్ తో బాధపడుతుండగా మేము సైతం స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం అందజేశారు. పట్టణ పోలీస్ స్టేషన్ లో ఆదివారం పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్ చేతుల మీదుగా మేము సైతం ఆధ్వర్యంలో శ్రీనివాస్ స్నేహితుడు అలివెల్లి రాజిరెడ్డి కి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ సందర్భంగా మేము సైతం చేస్తున్న సేవా కార్యక్రమాలను ఎస్ఐ అభినందించారు. ఈ కార్యక్రమంలో మేము సైతం అధ్యక్షుడు బుబత్తుల శ్రీనివాస్, కమిటీ సభ్యుడు అంకతి భూమేష్ లు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం..!

**-నాటి తీపి జ్ఞాపకాలను గుర్తు చేసుకున్న బాల్య మిత్రులు**



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని శ్రీ వీరభద్ర వరల్డ్ లో మహోదయ రెసిడెన్షియల్ స్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం వేడుకలను 1993బి94 బ్యాచ్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాటి గురువులు దామోదర్ రెడ్డి మరియు తోటి టీచర్లులను పూలాభిషేకంతో స్వాగతం పలికి గురువులను సత్కరించి, సన్మానం చేశారు. ఆనాటి మధుర స్మృతులను గుర్తు చేసుకొని వారి యొక్క అనుభవాలను,ఒకరి కొకరుగా చెప్పుకొని ఆనందాన్ని పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు వంగ శ్రీనివాస్, రామనాథ్, సుబ్రహ్మణ్యం, టీవీ కిషోర్, కుమారస్వామి, శ్రీపతి, లక్ష్మి, శోభిత, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి యోగాసనా ఎంపిక పోటీలు పూర్తి





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ స్పోర్ట్స్

నిజామాబాద్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి యోగాసన ఎంపిక పోటీల ప్రక్రియ పూర్తయింది. అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు ప్రభాకర్, బాల శేఖర్ ఆధ్వర్యంలో నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని సుభాష్ నగర్ లో గల దయానంద యోగ కేంద్రంలో ఈ ఎంపికలు నిర్వహించారు. అసోసియేషన్ నిర్వహణ కార్యదర్శి సంగీత నేతృత్వంలో సీనియర్ మహిళా,పురుషులకు వేర్వేరుగా నాలుగు విభాగాలుగా విభజించి ఎంపిక పోటీలు నిర్వహించారు. ఇందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సాధకులను నిజామా బాద్ జిల్లా యోగా సాధకుల బృందానికి ఎంపిక చేశారు. ఎంపికైన జిల్లా యోగా సాధకుల బృందం ఆగస్టు 7, 8 తేదీలలో ఆదిలాబాద్ లో జరిగే తెలంగాణ రాష్ట్ర స్థాయి యోగా చాంపి యన్షిప్ పోటీలలో ప్రాతినిధ్యం వహించనున్నారు. ఈ కార్యక్రమంలో సభ్యులు రుక్మణరావు, రఘు,ఉమారాణి,స్వప్న,వివిధ ప్రాంతాల సంఘాల ప్రతినిధులు,యోగ సాధకులు పాల్గొన్నారు.

since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
28-07-2025
5

# నియోజకవర్గం పై కనీస అవగాహన లేని వ్యక్తి బండి రమేష్..

**ఏకడాలు పీకడాలు అంటూ ఏదేదో మాట్లాడితే తగిన గుణపాఠం తప్పదు..బిఆర్ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్అధ్యక్షులు వెల్ది వెంకటేష్ చౌదరి..**

టైమ్స్ ఆఫ్ వార్త– కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం చరిత్ర గురించి గానీ%ౌ%ఇక్కడి ప్రజల గురించి గానీ%ౌ%వారీ బాగోగుల గురించి గానీ..కనీస అవగాహన లేని వ్యక్తి బండి రమేష్,,,గత అసెంబ్లీ ఎన్నికల వరకు బి ఆర్ యస్ పార్టీలో ఉండి ఎన్నికల వేళ ముక్కు మొఖం తెలియని కూకట్ పల్లి లో హెలికాప్టర్ ద్వారా దిగి టికెట్ తెచ్చుకున్న నీకు ఇక్కడి ప్రజలు తగిన గుణపాఠం చెప్పారు%ౌ%కూకట్ పల్లి నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు పై వార్డు స్థాయి ఎన్నికల్లో కూడా ఎపుడు గెలవని బండి రమేష్ విమర్శలు చేయడాన్ని బిఆర్ఎస్ పార్టీ బాలాజీ నగర్ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు సీహెచ్. ప్రభాకర్ గౌడ్, వెల్ది వెంకటేష్ చౌదరి తీవ్రంగా ఖండించారు...వారు మాట్లాడుతూ బండి రమేష్ నీవు తగుదునమ్మా అంటూ కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతో గెలిచిన కాంగ్రెస్ ప్రభుత్వంలో చేరి నీ పాత్ర ఏమాత్రం లేకున్నా అధికార దర్పం వెలగబెట్టడం చూస్తే జాలేస్తుందికనీసం ఒంటిపైన కండువా లేనిదే నిన్నెవరు గుర్తు కూడా పట్టని స్థితికి చేరుకొని మేకపోతు గాంభీర్యాన్ని ప్రదర్శిస్తున్నావు %బండి రమేష్ నువ్వు మా హ్యాట్రిక్ ఎమ్మెల్యే ని కాదు కదా కనీసం మా పార్టీ కార్పొరేటర్ ను విమర్శించే స్థాయి కూడా లేనివాడివని గుర్తుపెట్టుకో కార్పొరేటర్లు ప్రతి ఒక్కరు కనీసం రెండు, మూడుసార్లు ప్రజల మద్దతుతో గెలుపొందిన వారు. వారి స్థాయి కూడా నీకు లేదనే విషయం తెలుసుకోకుంటే నీకే నష్టంఇక నియోజకవర్గం సమస్యల విషయానికి వస్తే ఏ వీధిలో ఎవరున్నారుఏ సమస్యలు ఉన్నాయి..వాటి పరిష్కార మార్గాలు ఏమిటో క్షణాల్లో చెప్పే మా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు గడిచిన పదేళ్లలో నియోజకవర్గాన్ని తనదైన శైలిలో అభివృద్ధి చేశారు..అది నీలాంటి నిన్నా మొన్న వచ్చినవాడికి తెలియకపోవచ్చు కానీ ఇక్కడి ప్రజలకు తెలుసుతాగు నీటి సమస్యలు..రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థల ఆధునీకరణ..ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి ఫ్లై ఓవర్ల నిర్మాణం. మురుగు శుద్ధి కేంద్రాలు%ౌ%చెరువుల సుందరీకరణ.. రోడ్ల విస్తరణ వంటి అనేక అభివృద్ధి పనులను వేల కోట్ల రూపాయల తో చేపట్టి పూర్తి చేయించిన ఘనత మా ఎమ్మెల్యేది %ౌ%నీ అంతటా నీవే విలేకరుల సమావేశంలో నీ అజ్ఞానాన్ని ప్రదర్శించావు%ౌ %హౌసింగ్ బోర్డు కాలనీ భూములను అమ్మింది ముమ్మాటికి కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే%ౌ%హౌసింగ్ బోర్డు భూములను ప్రజా అవసరాలకు ఇప్పించింది ముమ్మాటికి బి ఆర్ యస్ ప్రభుత్వమే%ౌ%అది నిన్నా మొన్న వచ్చిన నీకు తెలీకపోవచ్చు కానీ హౌసింగ్ బోర్డు కాలనీ వాసులను అడిగితే తెలుస్తుంది%ౌ%ఎన్ని పార్కులు ఎన్ని కోట్లతో అభివృద్ధి చేశారో కళ్ళుంటే బోర్డు అమ్ముకుంటామని ప్రకటించిన భూములను సైతం ప్రజలకోసం కేటాయింపచేసిన ఘనత మా బి ఆర్ యస్ ప్రభుత్వానిస్కూల్, ఆసుపత్రి, మహిళా పార్క్, తొమ్మిదో ఫేస్ పార్క్ స్థలం, ఫేస్ ఒకటి రెండు నడుమ పార్క్ స్థలంలో వెలిశాయి అంటే అది మా నియోజకవర్గం హ్యాట్రిక్ ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కృషి పట్టుదల మాత్రమేనీ లాంటి అవగాహన లేని అక్షు పక్షులతో చెప్పించుకోవాల్సిన హద్దుల్లో నీవు ఉంటే మంచిది.. ఏకడాలు పీకడాలు అంటూ ఏదేదో మాట్లాడితే తగిన గుణపాఠం తప్పదు అనే విషయం గుర్తుపెట్టుకో నిరుపేదలు, కార్మిక వర్గాలు , సామాన్య ఉ ద్యోగులు ఎక్కువగా నివాసం ఉండే కూకట్పల్లి నియోజక వర్గంలో ప్రజలకు తెల్లవారు జామునే ఆరుగంటలకు నుంచి అందు బాటులో ఉండే ఎమ్మెల్యే గా మాధవరం కృష్ణారావు తెలంగాణ రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు..నీ లాంటి అజ్ఞానులకు మాత్రం రెండుగంటలు మాత్రమే అందు బాటులో ఉండే వారిలా కనిపిస్తుండటం సిగ్గు చేటుఉదయాన్నే ఎమ్మెల్యే ను కలిసి తమ పనులకు తాము వెళ్ళడం ద్వారా ఎవరికి ఏ ఇబ్బంది లేకుండా చూసుకునే మా ఎమ్మెల్యే ఉ దయం పదిగంటల వరకు డివిజన్లలో చేపట్టే కార్యక్రమాల్లో పాల్గొనడం, ఆ తరువాత అధికారిక కార్యక్రమాల్లో ఆయా కార్యా లయాలకు వెళ్లడం..పార్టీ కార్యక్రమాలు వంటివి చూసు కోవడం నిత్య కృత్యంగా జరిగే పనులు%ౌ%ఇవేవీ ప్రజలకు తెలియవనుకోవడం నీ అజ్ఞానానికి నిదర్శనం%ౌ చుట్టూ పక్కల నిత్యం ఉండే వారంతా బ్లాక్ మెయిలింగ్ కు పెట్టిన పేరు లాంటివారనే విషయం నీవైన గుర్తిస్తే మంచిది.. మునిసిపల్ కార్యాలయంలో అక్రమ నిర్మాణాలపై పిర్యాదులు చేస్తున్న వారు ఎవరో లిస్ట్ తెప్పిస్తే తెలుస్తుంది మీ పార్టీ బ్లాక్ స్థాయి బ్లాక్ మెయిలర్ల పరిస్థితి.. నీ చుట్టూ అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న వారిని, అక్రమనిర్మాణాల దగ్గర వసులు చేసుకునే వారిని కూర్చో పెట్టుకుని మా పార్టీ నాయకులపై ఏడుస్తున్నావంటేనే కాంగ్రెస్ పార్టీలో నీ దుస్థితి ఏమిటో తెలుస్తుంది%ౌ% అసలు నిన్న నువ్వు పెట్టిన ప్రెస్ మీట్ అక్రమ నిర్మాణంలో కాదా?%ౌ%అది నీ సొంత బిల్డింగ్ కాదా?%ౌ% మరి ఇంకా ఎందుకు మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తావు%ౌ% నీవు రోజు నీ కార్యాలయంలో చేస్తున్న సెటిల్మెంట్లు ఎవరికి తెలియవు అనుకుంటున్నావా?%ౌ% నీవు నీ అక్రమ సంపాదన అంతా బట్టబయలు చేసే రోజులు దగ్గరలోనే ఉన్నాయి%ౌ%గల్లీల్లో చిన్న ఇల్లు కట్టుకోవాలన్నా నీ అనుచరులు ఎగబడి వసూళ్లకు పాల్పడుతుంటే%ౌ %కోర్టుల్లో కేసులు వేస్తుంటే చూస్తూ ఊరుకుంటున్న నువ్వా నీతులు చెప్పేదిఇతరుల వద్ద నీతిమంతుడిగా నీవు ప్రదర్శిస్తున్న నాటకం రక్తి కట్టించే రోజులు ముందున్నాయనే విషయం గుర్తుపెట్టుకోమని ఈ సందర్భంగా సూచిస్తున్నాము ఇకనైనా నీవు నీ పార్టీ వరకు పరిమితం ఐతే మంచింది.. నీవెంటి నీ అక్రమ వసూళ్ల బ్లాక్ స్థాయి నాయకుల సంగతీ మా నాయకులు కార్యకర్తల సంగతి కూకట్ పల్లి నియోజకవర్గం ప్రజలందరికీ తెలుసు అనే విషయం నీవు తెలుసు కోకపోవడం నీ రాజకీయ అజ్ఞానానికి నిదర్శనం ఇకనైనా నీవు నీ అక్రమ వసూళ్ల బ్లాక్ మెయిలర్ల లేనిపోని ఆరోపణ లతో మా పార్టీ వారిపై మా నాయకుడిపై ఆరో పణలు చేస్తే తగిన గుణపాఠం ప్రజా కోర్టులో తప్పదని హెచ్చరిస్తున్నాము. బిఆర్ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కె. పవన్ కుమార్, పాతూరి గోపి భాస్కర్, కిరణ్ కుమార్ పుచ్చకాయల తదితరులు పాల్గొన్నారు...

# లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులు పంపిణీ



టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

మండలంలో పొన్నారం , మామిడి గట్టు గ్రామంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. పొన్నారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమానికి మండల ఎంపిడిఓ ఎన్ రాజేశ్వర్ ముఖ్య అతిథిగా విచ్చేసి, లబ్దిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, రేషన్ కార్డుల జారీ అనేది నిరంతర ప్రక్రియ అని, అర్హత ఉండి కార్డులు రాని వారు, పేర్లు చేర్చబడని వారు చింతించవద్దని, మీ సేవ కేంద్రాలలో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పొన్నారం గ్రామ కార్యదర్శి హరీష్, రేషన్ డీలర్ బి లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కారోబార్ భానుచందర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, నీలం ఆనంద్, కాపురపు సతీష్, గోష్క వినయ్ కుమార్, శ్రీనివాస్, నాగరాజు, లబ్ధిదారులు పాల్గొన్నారు.పట్టణంలో నూతన రేషన్ కార్డులు పంపిణీ పట్టణంలోని 15వ వార్డు శ్రీపతి నగర్ లో ఆదివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు పైడిమల్ల నర్సింగ్ ముఖ్యఅతిథిగా హాజరై, లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా నర్సింగ్ మాట్లాడుతూ, గత 10 సంవత్సరాల బీఆర్ఎస్ హాయంలో ఒక్క కొత్త రేషన్ కార్డును సైతం జారీ చేయలేదని, దీంతో చాలా మంది పేదలకు న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రేషన్ కార్డుల, సన్న బియ్యం పంపిణీతో ప్రతి పేదవాడు మూడు పూటలా సన్న బియ్యంతో కడుపు నిండుతుందని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి అని అనడానికి ఇదే నిదర్శ నమని కొనియాడారు. స్థానిక ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి డాక్టర్ గడ్డం వివేక్ వెంకట స్వామి నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని, రేషన్ కార్డులతో పాటు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు, రోడ్లు, విద్యా సౌకర్యాలు వంటి పలు రంగాల్లో అభివృద్ధి కార్య క్రమాలు వేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు అవినీతికి కొమ్ముకాస్తున్న అధికారులు

**భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదు**

**మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నేత నడిపెల్లి దివాకర్ రావు**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–

జిల్లాలోని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు చేస్తున్న అవినీతికి కొమ్ముకాస్తున్న ప్రభుత్వ అధికారులు భవిష్యత్తులో భారీ మూల్యం చెల్లించక తప్పదని మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నాయకుడు నడిపెల్లి దివాకర్ రావు తెలిపారు. జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలోని ఆయన నివాసంలో ఆదివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ముందుగా అధికారులు ఆలోచించుకొని విధులు నిర్వహించాలని సూచించడానికే విలేకరుల సమావేశం నిర్వహించడం జరుగుతుందని, రాజకీయాల కోసం కాదని స్పష్టం చేశారు. మంచిర్యాల కార్పొరేషన్ కమిషనర్ ఈ ప్రాంతం నుండి వెళ్ళిపోవడానికి ప్రధాన కారణం చేయని పనులకు బిల్లులు రాయాలని, చేసిన పనికంటే ఎక్కువ బిల్లు ఇవ్వమనడంతో, తన ఉద్యోగం పోతుందని భయంతోనే ఈ ప్రాంతం నుండి వెళ్లిపోయారని ఈ ప్రాంత ప్రజలు కోడై కూస్తున్నారని ఆరోపించారు. మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం శూన్యమని, కార్పొరేషన్ పరిధిలో ఒక ఇల్లు కట్టుకోవాలంటే దళారులు, అధికారులు దోచుకోవడం కోసమే ఈ కార్పొరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందని విమర్శించారు. గోదావరి నదిలో ఉన్న ఇసుకను, మట్టిని ప్రైవేటు వ్యక్తులు అమ్ముకున్నారని, దీనికి సహకరించిన అధికారులను వదిలిపెట్టబోమన్నారు. ఎలాంటి అనుమతులు లేకుండా ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను కూలగొట్టడానికి సహకరించిన అధికారులపై సైతం చర్యలు తప్పవని తెలిపారు. కోట్లాది రూపాయలతో కట్టిన వెంకటేశ్వర థియేటర్, లక్ష్మీ టాకీస్ జంక్షన్ లను అక్రమంగా కూలగొట్టిన అధికారులపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. కొంతమంది అధికారులు కొండలు మాయం చేస్తున్న కళ్ళుండి చూడలేకపోతున్నారని, తప్పక వారిపై చర్యలు ఉంటాయన్నారు. బెల్లంపల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నా చేస్తే 30 మందిపై పోలీసులు కేసులు బనాయించారని, అదే రోజు, అదే ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ ధర్నా చేస్తే కేసులు పెట్టలేదన్నారు. అధికారులు భవిష్యతుల్లో ఇలాంటి చర్యలకు పాల్పడినందుకు చట్టపరంగా మూల్యం చెల్లించక తప్పదని సూచించారు. కొంతమంది అధికారులు వారే స్వయంగా బిఆర్ఎస్ నాయకులపై అన్యాయంగా పిటీషన్లు ఇస్తూ, తప్పుడు చర్యలకు పాల్పడుతున్నారని తెలిపారు.అధికారులు భవిష్యత్తులో తమ విధులను సక్రమంగా నిర్వహించుకోవాలని సూచించారు.ప్రేం సాగర్ ఎన్నికల్లో ఓడిపోతే హైదరాబాద్ కు వెళ్లి పోతారని,ఆయన అక్రమాలకు కొమ్ముకాస్తున్న అధికారులు మాత్రం భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురో్కోవడం తప్పదన్నారు.రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఓడిపోవడం ఖాయమని, నియోజక వర్గంలో ప్రేమ్ సాగర్ రావు ఓటమి సైతం తథ్యమన్నారు. మితిమీరిన అవినీతి, దాడులు, ప్రతీ వెంచర్ దగ్గర డబ్బులు వసూలు, తప్పుడు కేసులు, ప్రతి భూముల్లో తల దూర్చడం వంటివి వాటితో ఆయన ఓటమి ఖాయమని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో రాష్ట్రంలో, నియోజకవర్గంలో గెలిచేది గులాబీ జెండా అని స్పష్టం చేశారు. ప్రస్తుతం ప్రతిపక్షంగా ఈ ప్రాంతానికి, ప్రాంత ప్రజలకు అన్యాయం జరగకుండా చూసుకుంటామన్నారు. కొంతమంది అధికారులు రాబోయే ఆపదలను గ్రహించి, ఇక నుండి వెళ్లిపోతున్నారని, కొంతమంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు కొమ్ము కాస్తున్నారని, వారిపై భవిష్యత్తులో చట్టపరంగా చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్, టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.



# శిథిలావస్థలో ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలు

**పట్టించుకోని ప్రభుత్వం**

**పిడిఎస్యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్**

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:–



రాష్ట్ర ప్రభుత్వం ప్రైమరీ పాఠశాల పెట్టుమని చెబుతున్నప్పటికీ శిథిలావస్తులు ఉన్న ప్రభుత్వ విద్యాసంస్థల భవనాలను తిరిగి నిర్మించడం లేదని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘ (పిడిఎస్యూ) రాష్ట్ర ఉపాధ్యక్షుడు డి శ్రీకాంత్, జిల్లా నాయకుడు కే కార్తీక్ లు ఆదివారం ప్రకటనలో ఆరోపించారు. జిల్లాలోని ప్రభుత్వ విద్య సంస్థల భవనాలు కొన్ని పాత భవనాలలో, శిథిలావస్థలో ఉండి, కూలిపోయే పరిస్థితిలో ఉన్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శిథిలావస్థలో ఉ న్న విద్య సంస్థల భవనాలను తిరిగి నిర్మించడం లేదని ఆరోపించారు. వర్షాలు పడితే కొన్ని పాఠశాలలో విద్యార్థులు కూర్చునే పరిస్థితి లేదని, కొన్ని వసతి గృహాల్లో డైనింగ్ హాల్స్, సొంత భవనాలు లేక ఇరుకు గదుల్లో ఉంటూ విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు శిథిలావస్థలో ఉన్న భవనాలను పరిశీలించి, తగు జాగ్రత్తలు తీసుకొని, నూతన భవనాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మన ఊరి మనబడి కార్యక్రమంలో పెండింగ్లో ఉన్న భవనాలను పూర్తి చేయాలన్నారు. వెంటనే సంబంధిత అధికారులు, జిల్లా కలెక్టర్, ప్రజా పాలకుల స్పందించి విద్యార్థులకు న్యాయం చేయాలని కోరారు.

# నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచ గ్రామానికి చెందిన టిఆర్ఎస్ నాయకులు వంకాయలపాటి సత్యనారాయణ కూతురు ఎంగేజ్మెంట్ సందర్భంగా నూతన వధూవరులను పలువురు ఆశీర్వచనాలు అందజేసినారు .కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య, ఆదర్శ స్కూల్ ప్రిన్సిపాల్ చావా అరుణ్ కుమార్ ,ఆలస్యం బసవయ్య, అంబటి వెంకటి, తోటకూరి వెంకట నరసయ్య, వంకాయలపాటి లచ్చయ్య,మునుకుంట్ల సుబ్బారావు, సిరిసాని బాబు , నెల్లూరి రమేష్ ,కొల్లి బాబు, జొన్నలగడ్డ ఎల్లయ్య నన్నకప్పారావు, తోటకూరి నాగేశ్వరరావు, కొత్త మాస్ నరేష్, సామినేని బాబురావు, అంబటి రాజేంద్రప్రసాద్,సిలువేరు సైదులు,ఎల్లంపల్లి సతీష్,సిలువేరు శంకర్,కన్నీటి శ్రీను, అంబటి సత్యనారాయణ, దొంతర పోయిన హనుమంత రావు, మండిపూడి మదన్, వంకాయలపాటి గోపాలరావు, కంచుమర్తి పుల్లయ్య, సిరిసాని బాబు ,మద్దినేని వెంకటేశ్వరరావు,బోడిపుడి కిరణ్,జొన్నలగడ్డ సందీప్ రెడ్డి,పరిటాల లక్ష్మణస్వామి, తోటకూరి పుల్లారావు,వెచ్చ మంగపతి రావు,కొమ్మినేని వెంకటేశ్వరరావు, అయినాల నాగేశ్వరరావు,కందిమల్ల రామారావు, కూచిపూడి లక్ష్మణ్ రావు తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించినారు.

# గాయపడిన గీత కార్మికులను పరామర్శించిన రాష్ట్ర నేతలు



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త

జనగామ జిల్లా నెల్లుట్ల గ్రామానికి చెందిన కల్లుగీత కార్మికుడు కుర్రెంల ఆదినారాయణ గౌడ్ ప్రమాదవశాత్తు తాడిచెట్టు పై నుండి జారి పడగా రెండు కాళ్లు, చెయ్యి, నడుము విరిగి శాశ్వత వికలాంగుడయ్యాడు. యశ్వంతపూర్ గ్రామానికి చెందిన మరో గీత కార్మికుడు రామగోని అంజయ్య కు కాలు చేయి విరిగింది. నాగోల్ లోని సుప్రజ హాస్పిటల్ లో జాయిన్ చేయగా ఆదివారం కల్లుగీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల వెంకటరమణ, జనగామ జిల్లా కార్యదర్శి బాల్నె వెంకట మల్లయ్య పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుప్రజ హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ శిగ విజయ్ కుమార్ గౌడ్ వారికి ఉచిత వైద్యం అందించారని శాశ్వత వికలాంగులైన వీరికి ప్రభుత్వం వెంటనే 10 లక్షలు చొప్పున ఎక్స్గ్రేషియా ఇచ్చి ఆ కుటుంబాలను ఆదుకోవాలని వారు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. వందలాదిమంది గీత కార్మికులు చెట్టుమీద నుండి పడి చనిపోవడం, వికలాంగుల వడం జరిగిందని రాష్ట్రంలో రెండు లక్షలకు పైగా వృత్తిదారులు ఉంటే ఇప్పటివరకు ప్రమాద నివారణకు 20 వేల మందికి మాత్రమే కాటమయ్య రక్షణ కవచం ఇవ్వడం జరిగిందిని అన్నారు. వృత్తి చేసే వారందరికి ఇచ్చి ప్రమాదాలు నివారించాలని ప్రభుత్వానికి సూచించారు. అనంతరం యాదగిరిగుట్టలో జరిగిన రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇచ్చిన మాట ప్రకారం ఈ మూడు సంవత్సరాల కాలంలో 82 మందికి ఉచిత వైద్యం అందించిన సుప్రజా హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ గౌడ్ ని, సిబ్బందికి కల్లు గీత కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ తరఫున అభినందనలు తెలిపారు.

# విద్యుత్ అధికారులు అలసత్వం వీడాలి

**ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్ములను తొలగించాలి**

**సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:–

విద్యుత్ అధికారులు తమ అలసత్వాన్ని వీడి, విద్యుత్ తీగలపై ప్రమాదకరంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి సంకె రవి డిమాండ్ చేశారు. ఆదివారం ఆయన సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దూలం శ్రీనివాస్ తో కలిసి పట్టణంలోని దొరల బంగ్లా, ఊరు రామకృష్ణాపూర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా దొరల బంగ్లా, ఊరు రామకృష్ణాపూర్ దారిలో ఉన్న విద్యుత్ తీగలపై చెట్ల కొమ్మలు ప్రమాదకరంగా మారి, ఎప్పుడు ప్రమాదం జరుగుతుందని కాలనీవాసులు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యుత్ తీగలపై ప్రమాదకరమైన చెట్ల కొమ్మలు పెరిగి ఎప్పుడు ఏం జరుగుతుందనే భయాందోళనలో ప్రజలు బిక్కుబిక్కుమంటూ జీవిస్తున్నారని తెలిపారు. చెట్ల కొమ్మలు విరిగిపడితే సుమారు 10 విద్యుత్ స్తంభాలు విరిగిపోయి, రెండు నుంచి మూడు లక్షల రూపాయల నష్ట జరగడంతోపాటు ప్రజలకు ప్రాణాలకు సైతం హాని కలుగుతుందని, అయినప్పటికీ విద్యుత్ అధికారులు తమకేమీ సంబంధం లేనట్టుగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. ఇక్కడి ప్రజలు పదేపదే అధికారుల దృష్టికి తీసుకువెళ్లిన ఫలితం శూన్యమన్నారు. చెట్ల కొమ్మలను తొలగించి, రాబోయే ప్రమాదాన్ని నివారించి, ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా చేసే బాధ్యత విద్యుత్ అధికారులదే అని స్పష్టం చేశారు. ఇప్పటికైనా విద్యుత్ అధికారులు స్పందించి, చెట్ల కొమ్ములను తొలగించుకుంటే సిపిఎం ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా కాలనీవాసులు పాల్గొన్నారు.



since: 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com



# పేదల సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం..

## ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి



గత పదేళ్లుగా ఎదురుచూస్తున్న పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18నెలల్లోనే కొత్త రేషన్ కార్డులను పంపిణీ చేస్తుందని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి ప్రకటించారు. అనర్హులకు రేషన్ కార్డులు మంజూరు చేసినట్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారులను సస్పెండ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. ఎడపల్లి మండలంలోని రైతు వేదికలో ఆదివారం నూతన రేషన్ కార్డుల పంపిణీ, కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన లబ్ధిదారులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ...కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ ఒక్కొక్కటిగా నెరవేరుస్తోందని అన్నారు. గత బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, తాము అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే రాష్ట్రంలో పేదలకు రేషన్ కార్డుల పంపిణీని ప్రారంభించామని తెలిపారు. ఇది నిరంతరం కొనసాగే ప్రక్రియ అని ఆయన స్పష్టం చేశారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతి....

తమ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని, ఇప్పటివరకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తున్నామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి పునరుద్ఘాటించారు. పేదల కోసం రూ. 5 లక్షలతో ఇళ్లు కట్టిస్తున్నామని, మహాలక్ష్మి పథకంలో బస్సుల్లో ఉచిత ప్రయాణాలు కొనసాగుతున్నాయని తెలిపారు. అంతేకాకుండా, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్ది, అన్ని సౌకర్యాలు కల్పించడంతో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగిందని ఆయన వివరించారు.

### ఆయిల్ పామ్ సాగుతో రైతులకు అధిక ఆదాయం...

జిల్లాలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేసేందుకు ప్రయత్నాలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి తెలిపారు. రైతులు ఆయిల్ పామ్ సాగుకు ముందుకు రావాలని కోరారు. ఆయిల్ పామ్ సాగుతో ఒక ఎకరానికి లక్షన్నర ఆదాయం వస్తుందని, జిల్లాలో ప్రస్తుతం 7 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని వెల్లడించారు. రైతులు బాగుంటేనే దేశం గానీ, రాష్ట్రం గానీ బాగుంటుందని తమ ప్రభుత్వం నమ్ముతుందని, తమ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని ఆయన స్పష్టం చేశారు.

### సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత...

పేద తల్లిదండ్రుల అమ్మాయిల పెళ్లిళ్లకు తమ ప్రభుత్వం లక్ష రూపాయలకు పైగా అందిస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. మండలంలో కల్యాణ లక్ష్మి పథకం కింద 18 మందికి, షాదీ ముబారక్ కింద 16 మందికి చెక్కులు అందజేశామని పేర్కొన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం వెయ్యి మంది దరఖాస్తు చేసుకోగా, 644 కార్డులు మంజూరయ్యాయని, 260 కార్డులు తహసీల్దార్ కార్యాలయంలో, 160 కార్డులు డీఎస్ఓ వద్ద పెండింగ్‌లో ఉన్నాయని వివరించారు. అలాగే, కొత్త సభ్యులను చేర్చుకునేందుకు 3361దరఖాస్తులు రాగా, అందులో 2600 కార్డులు ఆమోదం పొందాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, సబ్ కలెక్టర్ వికాస్ మహతో, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, గంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పులి శ్రీనివాస్, జిల్లా కాంగ్రెస్ బ్లాక్ అధ్యక్షులు బిల్లా రామ్మోహన్, సోసిటీ చైర్మన్లు మల్కారెడ్డి, నారాయణ, రజితయాదవ్, తహసీల్దార్ దత్తాత్రి, కాంగ్రెస్ నాయకులు ఈరంటి లింగం,వివిధ శాఖ అధికారులు, పార్టీ కార్యకర్తలు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఫలితాలు సగటు మానవుడి ప్రగతికే

### డాక్టర్ అశోక్ పరికిపండ్ల

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి టైమ్స్ ఆఫ్ వార్త



మిస్సైల్ మాన్ ఆఫ్ ఇండియా గా రామేశ్వరం నుంచి రాచబాట లో రాష్ట్రపతి గా ఎదిగిన మహనీయుడు అబ్దుల్ కలాం అని, మనం చేసే పరిశోధనల ఫలితాలు సగటు మానవుడి ప్రగతికి ఉపయోగపడాలని ఆకాంక్షించిన గొప్ప మేధావి అని ప్రముఖ సామాజిక వేత్త డాక్టర్ పరికిపండ్ల అశోక్ మరియు రామలింగారెడ్డి అన్నారు. ఆదివారం కాజీపేట బాలవికాస ట్రైనింగ్ సెంటర్లో మాజీ రాష్ట్రపతి మిస్సైల్ మెన్ ఆఫ్ ఇండియా, భారతరత్నఅబ్దుల్ కలాం 10వ వర్ధంతిని పురస్కరించుకొని లీడ్ ఫౌండేషన్ గ్లోబల్ ఆధ్వర్యంలో ఆరోగ్య మిత్ర మరియు లిబర్టీ ఫౌండేషన్ ల సహకారంతో "నివాసయోగ్యమైన భూగోళ పరిరక్షణ". అనే అంశంపై డాక్టర్ అశోక్ అధ్యక్షతన జరిగిన రాష్ట్రస్థాయి సదస్సులో వివిధ రంగాల మేధావులు పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వక్తలు బాలవికాస ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ శౌరి రెడ్డి, నెహ్రూ యువ కేంద్ర కోఆర్డినేటర్ అన్వేష్,వందేమాతరం ఫౌండేషన్ రవీందర్ రావు, జన విజ్ఞాన వేదిక లక్ష్మారెడ్డి లు మాట్లాడుతూ విక లాంగుల కోసం రూపొందించిన కాలిపర్స్ ,తక్కువ ఖర్చుతో తయారుచేసిన గుండెకు వేసే స్టంట్లు వారి పరిశోధనలు సగటు మానవుని కి ఉపయోగపడేలా ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి వరంగల్ జిల్లా లోని విభజిత ఆరు జిల్లాలలో వర్ధంతిని పురస్కరించుకొని నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులు, ప్రశంస పత్రాలు అతిధుల చేతుల మీదుగా అందజేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెందిన సామాజిక సేవకులు 18 మందికి "వింగ్స్ ఆఫ్ ఫైర్‌బి 2025" అవార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యాసరచన పోటీల ఉమ్మడి జిల్లాల కన్వీనర్లు వెనుగంటి శుభ డాక్టర్, ఆడెపు రాజేంద్రప్రసాద్, డాక్టర్ పిట్ట సత్యం, కుసుమ కృష్ణమోహన్, మమత, వారణాసి మోహన్, ముంజాల బిక్షపతి లతోపాటు వివిధ రంగాల ప్రతినిధులు విశ్రాంత అటవీ జిల్లా అధికారి కాజీపేట పురుషోత్తం, ఎమర్జెన్సీ మెడిసిన్ డాక్టర్ చిలుక మారి గోపీనాథ్, డాక్టర్ మాలోతు రవీంద్ర నాయక్ చౌకీదారు, డాక్టర్ తాళ్ల సమ్మయ్య, డాక్టర్ దర్శిని,అన్నం ఫౌండేషన్ శ్రీనివాస్, సైకాలజిస్ట్ నోములవెంకట్,ఎన్ ఎఫ్ హెచ్ సి ఫౌండేషన్ జాటోతు జయకృష్ణ, అవయవదాతల సంఘం శ్రవణ్ కుమార్, రోటరీ క్లబ్ శ్రీనివాసరావు, బీసీ స్టడీ సర్కిల్ విశ్రాంత ఆచార్యులు విజయకుమార్ లతోపాటు ఉమ్మడి వరంగల్ జిల్లాల విద్యార్థిని విద్యార్థులు ప్రతినిధులు అధిక సంఖ్యలో పాల్గొనగా ఈ కార్యక్రమంలో కుమారి నల్లా కౌశిక చేసిన కూచిపూడి నృత్యం మరియు మిమిక్రీ శ్రీనివాసు చేసిన ప్రదర్శన ఆకట్టుకున్నాయి.

## 20 ఇందిరమ్మ ఇండ్లకు శంకుస్థాపన

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



మండల పరిధిలోని నాగులవంచగ్రామపంచాయతీలో 20 ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేశారు. మంజూరైన లబ్ధిదారులు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క కు ,మండల కాంగ్రెస్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అంబటి వెంకటేశ్వరరావు, రిటైర్డ్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అంబటి శాంతయ్య ,మాజీ సర్పంచ్ ఆలస్యం నాగమణి,మండల కాంగ్రెస్ నాయకులు ఆలస్యం బసవయ్య, కంభం వీరభద్రం, ముత్తినేని వెంకటేశ్వరరావు, వెచ్చ మంగపతి రావు, ఎల్లంపల్లి చిన్న అప్పారావు,బైరు వెంకటేశ్వర్లు,బైరు రామమూర్తి మంద భాస్కర్, బైరు శ్రీరాములు, అంబాల వెంకన్న, బైరు వెంకట కుమార్ ,కందిమల్ల చిన్న పుల్లయ్య ,కందిమల్ల వెంకటేశ్వర్లు, బైరు నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## నేరడలో సీఎం సహాయనిధి చెక్కు పంపిణీ.

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క సిఫారసు మేరకు చింతకాని మండలం నేరడ గ్రామానికి చెందిన బత్తుల రాధాకృష్ణ కు 60,000/వేల-రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ నుండి మంజూరైన చెక్కును లబ్ధిదారుడుకి అందజేశారు . ఈ కార్యక్రమంలో దూసరి గోపాలరావు, వనం చిన్నప్ప, మంకెన నాగేశ్వరరావు , చెవుల తిరుపతిరావు ,బత్తుల కృష్ణ, గోగుల వెంకట్రారావు, గోగుల వెంకన్న, మక్కల నాగరాజు తదితరులు ఉన్నారు.

## నూతన వధూవరులకు ఆశీర్వచనాలు

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని

నాగులవంచ గ్రామానికి చెందిన వంకాయలపాటి సత్యనారాయణ, సుజాతల కూతురు వనిత, కర్నాటి రామ్ గోపాల్ ల ఎంగేజ్మెంట్ సందర్భంగా నూతన వధూవరులను పలువు రు ఆశీర్వదించారు. కార్యక్రమంలోవాసిరెడ్డి కృష్ణ కుమారి, ఎల్లంపల్లి రాజేశ్వరి, మారం అనురాధ ,అంబటి శాంతయ్య, నారపోగు ఏసోబు ,వెచ్చ రాంబాబు , కూచిపూడి ప్రసాదు ,బండి యాకోబు, వేముల మాధవరావు,సైకం పూర్ణచంద్ర రాజు తదితరులున్నారు.



# కాళేశ్వరంపై నేడు నివేదిక



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

కాళేశ్వ రం లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ (కెఎల్ఐపి)పై విచారణ చేపట్టిన జస్టిస్ పినా కి చంద్ర ఘోష్ కమిషన్ సోమవా రం ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు సమాచారం. అదేరోజు సాయంత్రం రాష్ట్ర మం త్రివర్గ సమావేశం జరుగనున్న నేపధ్యంలో ఉదయమే జస్టిస్ ఘోష్ తన నివేదికను ప్రభుత్వానికి అందజేస్తారని ఈ వర్గాల సమాచారం. మంత్రివర్గం సమావేశంలో కమిషన్ నివేదికపై ప్రధానంగా చర్చించే అవకాశం ఉంది. ఈ నివేదిక ప్రభుత్వానికి మంత్రివర్గ సమావేశానికి ముందే అందజేయడం కోసమే జస్టిస్ ఘోష్ ఆదివారం సాయంత్రం హైదరాబాద్‌కు చేరుకోవడానికి కారణంగా పేర్కొంటున్నారు. కాళేశ్వరం ప్రా జెక్టులో భాగంగా మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లా క్‌లోని పిల్లర్లు కుంగిన ఘటనతో పాటు అన్నా రం, సుందిల్ల బ్యారేజీలకు జరిగిన ఇతర నష్టాలపై రాష్ట్ర ప్రభుత్వం 2014 మార్చి 14న జస్టిస్ పిసి ఘోష్ అధ్యక్షతన కాళేశ్వరం ప్రాజెక్టుపై వి చారణ కమిషన్‌ను నియమించిన సంగతి తెలిసిందే. విచారణలో భాగంగా మాజీ ము ఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రా వు, మాజీ మంత్రులు ఈటల రాజేందర్, తన్నీరు హరీష్ రావులతో పాటు నీటి పారుదల శాఖలో పనిచేసిన ముఖ్యకార్యదర్శులు ఎస్.కె.జోషి, వికాస్ రాజ్, సోమేష్ కుమార్ రజత్ కుమార్‌లతో పాటు ఆనాడు ఆర్థిక శాఖ ముఖ్యకార్యదర్శిగా పనిచేసిన కె.రామకృష్ణారావులను జస్టిస్ పి.సి.ఘోష్ విచారించారు. నీటిపారుదల శాఖ ఇంజినీర్లు, నిర్మాణ కంపెనీల ప్రతినిధులతో పాటు మొత్తం 115 మందిని కమిషన్ విచారణకు పిలిచి వారి నుంచి అఫిడవిట్లను స్వీకరించి వాటి ఆధారంగా విచారించింది. అంతే కాకుండా కమిషన్ కంట్రోలర్ అండ్ ఆడిటర్(కాగ్), నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డిఎస్‌ఎ) నివేదికలను కూడా పరిగణలోకి తీసుకుంది. ఇలా ఉండగా, ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ త్వరలోనే తమకు కాళేశ్వరం కమిషన్ నివేదిక అందబోతుందని, దానిపై మంత్రి వర్గంలో చర్చించాక ఏ విధంగా ముందుకు వెళ్లాల్లో నిర్ణయిస్తామని చెప్పిన విషయం తెలిసిందే.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరుచుకోవాలి

### పగడాల రాధాకృష్ణమూర్తి

టైమ్స్ ఆఫ్ వార్త చింతకాని



చింతకాని మండల నాగిలిగొండ గ్రామంలో శనివారం ఇందిరమ్మ ఇళ్ల శంకుస్థాపన కార్యక్రమం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టారు . ఈ సందర్భంగా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పగడాల రాధాకృష్ణమూర్తి, ఉపాధ్యక్షుడు చాట్ల రాజశేఖర్ మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాల లబ్ధిదారుల మొహంలో సంతోషాలను నింపి పేదల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టి వారికి ఇందిరమ్మ ఇండ్లును మంజూరు చేసి, వారి జీవితాల్లో వెలుగుల నింపే పేదల ప్రభుత్వమని ప్రజా ప్రభుత్వం అని నాటి నుండి నేటి వరకు కూడా నిరుపేదలకు ఇల్లు కట్టించిన ఘనత చరిత్ర ఒక కాంగ్రెస్ ప్రభుత్వానికి మాత్రమే ఉందని వారు తెలిపారు. కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ సుప్రియ, పంచాయతీ కార్యదర్శి కవిత , మాజీ సర్పంచ్ జమ్మల కృష్ణారెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షులు మద్దిన్ని లక్ష్మయ్య, కోశాధికారి పంది మురళి, మరియు సీనియర్ నాయకులు ఏపూరి సత్యం, గడ్డం రామారావు, మార్కపుడి వెంకటి, గడ్డం నాగయ్య, అరికోట్ల బాల శౌరి, పంది చిన్న కృష్ణయ్య, సిపిఐ సీనియర్ నాయకులు ఏపూరి రవీంద్రబాబు, ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు గుడిసె.గంగ , కోపేల విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

## తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



తైక్వాండో అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా పట్టణానికి చెందిన రంగు శ్రీనివాస్ నియమితుల య్యారు. శనివారం హైదరాబాద్ లోని సూరూర్ నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి తైక్వాండ పోటీలలో తైక్వాండ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాజిద్ అలీ ఖాన్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా రంగు శ్రీనివాస్ ను నియమిస్తూ, నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ, తైక్వాండో క్రీడకి మంచి భవిష్యత్తు ఉందని, పిల్లలకు తైక్వాండో నేర్పించడం వల్ల వారు శారీరకంగా, మానసికంగా దృఢంగా ఉంటారని తెలిపారు. తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అందజేసిన అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాజాద్ అలీఖాన్, వర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రం కృష్ణ, కోశాధికారి మారుతి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## కార్పొరేటర్ రోజా దేవిరంగారావును కలసిన శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్స్ నూతన భ్యులు

### కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే త్వరగా పరిష్కారం.. కార్పొరేటర్ రోజాదేవి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



శేరిలింగంపల్లి నియోజకవర్గం వివేకానంద నగర్ డివిజన్‌లోని శాంతినగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కొత్తగా ఏర్పడిన కమిటీ సభ్యులు కార్పొరేటర్ మాధవరం రోజా దేవిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కొత్తగా నియమితులైన కమిటీ ప్రెసిడెంట్ కె. శ్రీనివాస్, జనరల్ సెక్రటరీ ఎస్.ఎల్.ఎన్. రెడ్డి, కోశాధికారి ఏ. కిషోర్, అడ్వైజర్ సత్తయ్య కు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ, కాలనీలో ఏవైనా సమస్యలు ఉంటే వాటిని తమ దృష్టికి తీసుకువస్తే త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రెసిడెంట్లు కె. మురళి మోహన్, ఎం. ప్రవీణ్ కుమార్, కె. మురళి గౌడ్, కమిటీ సభ్యులు మురళీకృష్ణ, బి. నవీన్ కుమార్, నరసింహ చారి, మహేష్, ప్రవీణ్, ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు.

## నరసింహా చారిని పరామర్శించిన బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



తల్లోజీ నరసింహ చారి (స్వయంసేవక్) నిన్న రాత్రి తీవ్ర అస్వస్థతకు గురై చికిత్స నిమిత్తం కూకట్ పల్లి ఒమిని హాస్పిటల్ లో చేరడం జరిగింది. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, ఓమ్ని హాస్పిటల్ సందర్శించి నరసింహ చారిని పరామర్శించడం జరిగింది. అనంతరం వైద్యులను అడిగి వారి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు, మెరుగైన వైద్యాన్ని అందించి త్వరగా కోలుకునే విధంగా చూడాలని వారికి రాజేశ్వరరావు, సూచించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ గౌడ్, సంతోష్ గుప్తా, శేఖర్ రావు, ఫణీంద్ర శర్మ తదితరులు పాల్గొన్నారు.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం, 28-07-2025


# మహిళల ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం కృషి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

### బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

టైమ్స్ ఆఫ్ వార్త, మంచిర్యాల జిల్లా ప్రతినిధి:-

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి లు తెలిపారు. ఆదివారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలో గల ఆర్పి గార్డెన్స్ లో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు, రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, బెల్లంపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు గడ్డం వినోద్, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి కిషన్, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి పురుషోత్తం, బెల్లంపల్లి మండల తహశీల్దార్ కృష్ణ లు కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, మహిళల ఆర్థిక అభ్యున్నతి కోసం ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడు తుందని తెలిపారు. అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడం జరుగుతుందని, ప్రజా పాలన కార్యక్రమంలో రేషన్ కార్డు గల అభ్యర్థులు పథకాల కొరకు దరఖాస్తులు చేసుకున్నారని, రేషన్ కార్డు లేని వారు రేషన్ కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వాటితో పాటు కార్డులో సభ్యుల చేర్పుల కొరకు అందిన దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిందని తెలిపారు. మీ - సేవా కేంద్రాల ద్వారా నిరంతర ప్రక్రియగా రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. పాత రేషన్ కార్డులలో పేర్లు కలిగి ఉండి, వివాహం అన ంతరం నూతన రేషన్ కార్డుల కొరకు దరఖాస్తు చేసుకునే వారు తప్పనిసరిగా ముందు తమ పాత రేషన్ కార్డులో




వివరాలు తొలగించుకోవాలని సూచించారు. వివరాల తొలగింపు అనంతరం నూతన రేషన్ కార్డు కొరకు అందిన దరఖాస్తులను ఆర్ఐ, తహశీల్దార్, జిల్లా పౌరసరఫరాల శాఖ స్థాయిలలో పరిశీలించి, మంజూరు కొరకు ప్రభుత్వానికి పంపించడం జరుగుతుందని వివరించారు. బెల్లంపల్లి మండలంలో 1509 నూతన రేషన్ కార్డులు జారీ చేయడం జరిగిందని, 2 806 మంది సభ్యులను రేషన్ కార్డులలో చేర్పించడం జరిగిందని తెలిపారు. 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకం అందని అర్హులైన లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవచ్చునని, ఒక రేషన్ కార్డు నుండి ఒక విద్యుత్ కనెక్షన్ కు మాత్రమే ఈ పథకం వర్తిస్తుందన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మిస్తున్న మహిళా శక్తి భవన్ నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని, రాష్ట్రంలోని మిగతా జిల్లాల కంటే మహిళా శక్తి భవన్ పనులు వేగంగా జరుగుతున్నాయని తెలిపారు. బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారతకు మొదటి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. బెల్లంపల్లిలో 25 కోట్ల రూపాయలు స్వయం సహాయక సంఘాలకు అందించడం జరిగిందని, 2024- 25 సంవత్సరానికి గాను 6.76 కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు, రుణభీమా పథకంలో13 మందికి 30.17 లక్షల రూపాయలు, ప్రమాద భీమా క్రింద 4 మందికి 40 లక్షల రూపాయలు అందించడం జరిగిందన్నారు. స్త్రీ నిధి పథకంలో 16.49 కోట్ల రూపాయలు లక్ష్యం కాగా 6.8 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. రైతు సంక్షేమంలో భాగంగా రైతు భరోసా పథకంలో బెల్లంపల్లిలోని 47 వేల 500 మంది రైతుల ఖాతాలో 70 కోట్ల రూపాయలు జమ చేయడం జరిగిందన్నారు. గృహ జ్యోతి పథకంలో 32 వేల 891 యూనిట్లు అందించడం జరిగిందని, మహాలక్ష్మి పథకంలోహాఉచిత బస్సు పథకం కొరకు 300 కోట్ల రూపాయలు ఖర్చు చేయడం జరిగిందని, 4565 రేషన్ కార్డులు మంజూరు చేశామని తెలిపారు. బెల్లంపల్లి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయబడి అర్హులైన లబ్ధిదారులకు అందించడం జరుగుతుందని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బెల్లంపల్లి మండల కేంద్రంలోని వంద పడకల సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి, వార్డులు, మందుల నిల్వలు, రిజిస్టర్ లను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, వర్షాకాలం అయినందున అంటు వ్యాధులు వ్యాప్తి చెందకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని సూచించారు. అవసరమైన మందులను అందుబాటులో ఉంచుకోవాలని, వైద్యులు, సిబ్బంది విధుల పట్ల బాధ్యతగా వ్యవహరిస్తూ, ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ, ప్రజలకు వైద్య సేవలు అంది ంచాలని తెలిపారు. ఆసుపత్రిలోని ప్రజలతో మాట్లాడి వారికి అందుతున్న సదుపాయాల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్

### కార్యక్రమం లో పాల్గొన్న ఇంచార్జి కాంతారావు,

### బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు...

టైమ్స్ ఆఫ్ వార్త- కూకట్ పల్లి



కూకట్ పల్లి నియోజకవర్గం లోని బాలానగర్ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు డా.కిరణ్ ఏర్పాటు చేసిన, బాలానగర్ డివిజన్ బీజేపీ కార్యాలయాన్ని మేడ్చల్ మల్కాజిగిరి బీజేపీ ఎంపి ఈటెల రాజేందర్ ఆదివారం ప్రారంభించారు. కార్యాలయం ప్రారంభించి లోపలికి వెళ్ళి కూర్చున్నారు. అనంతరం డా.కిరణ్ ఇంటికి బిజెపి నాయకులు, కార్యకర్తలతో కలిసి వెళ్ళారు. డా.కిరణ్ కుటుంబ సభ్యులతో ఎంపి ఈటెల రాజేందర్ మాట్లాడారు. పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవానికి చేసిన ఏర్పాట్లు, హంగామాను చూసిన ఎంపి ఈటెల రాజేందర్, ఈ సందర్భంగా మాట్లాడుతూ ఒక డాక్టర్ ప్రొఫెషన్ లో ఉన్న వ్యక్తి రాజకీయాల్లోకి ఎందుకు వచ్చాడు అని ఈటెల అడిగారు. అక్కడ ఉన్న నాయకులు సమాధానం చెబుతూ 20 సంవత్సరాల క్రితమే బీజేపీ పార్టీ నుండి కౌన్సిలర్ గా తండ్రి నర్సింగ్ రావు గెలిచి సేవలందించడం జరిగిందని చెప్పారు.తండ్రి వారసత్వాన్ని నిలబెడుతున్నాడన్న మాట అని ఎంపి ఈటెల అంటూ సంతోషించారు. ఈ కార్యక్రమంలో కూకట్పల్లి నియోజకవర్గం బీజేపీ ఇంచార్జి మాధవరం కాంతా రావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా బీజేపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ రావు, ఫతేనగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ కంచి మహేందర్, బాలానగర్ డివిజన్ బీజేపీ కాంటెస్ట్ కార్పొరేటర్ యాసా నర్సిరెడ్డి, మాజీ కౌన్సిలర్ శంకర్ రెడ్డి, బాలానగర్ డివిజన్ బీజేపీ మాజీ అధ్యక్షుడు గిడిమెట్ల రమేష్, శివరంజని తదితరులు పాల్గొన్నారు...

# అరుణోదయ పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

పట్టణంలోని అరుణోదయ ఉన్నత పాఠశాలలో 1999%-%2020 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. ఆదివారం మండలంలోని మేడారం శివసాయి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన సిల్వర్ జూబ్లీ వేడుకలకు ముఖ్య అతిథులుగా 2012 గ్రూప్ ఫస్ట్ బ్యాచ్ కు చెందిన సౌత్, వెస్ట్ జోన్ హైదరాబాద్ సిటీ పోలీస్ డిసిపి జి చంద్రమోహన్, మందమర్రి సిఐ కే శశిధర్ రెడ్డి లు హాజరయ్యారు. 25 సంవత్సరాల విరామం అనంతరం నిర్వహించిన ఆత్మీయ సమ్మేళన వేడుకకు బాల్య మిత్రులందరూ ఒక్క చోట చేరి, ఆప్యాయంగా పలకరించుకొని, ఒకరినొకరు యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. విద్యా బుద్ధులు నేర్చుకున్న పాఠశాలలో కలుసుకొని, అలనాటి జ్ఞాపకాలతో ఆత్మీయంగా పలకరించుకొని, గత స్మృతులను స్మరించుకుని సందడి సందడిగా గడిపారు. పూర్వ విద్యా ర్థుల ఆత్మీయ సమ్మేళనంతో సందడి వాతావరణం నెలకొంది. ఈ సందర్భంగా విద్యాబుద్ధులు నేర్పి తమ జీవితాలను తీర్చి దిద్దిన గురువులను వేదికపైకి ఆహ్వానించి, శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం నిర్వహించిన సాంస్కృతిక వేడుకలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈకార్యక్రమంలో పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ప్రఖ్యాత అనంత్ డైమండ్స్ నుండి అద్భుతమైన బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్..

### ప్రారంభించిన పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ

### నాణ్యత, డిజైన్, కారిగిరిలో అత్యుత్తమతకు నిదర్శనం..

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




ప్రఖ్యాత ఆభరణాల బ్రాండ్ అనంత్ డైమండ్స్, తన ప్రత్యేక బ్రైడల్ జ్యువెలరీ ఎగ్జిబిషన్ ను జూలై 26, 27 తేదీలలో హెూటల్ అభినంద్ గ్రాండ్, కూకట్‌పల్లి లో ఘనంగా నిర్వహిం చింది. ఈ ప్రదర్శనను శేరిలింగంపల్లి శాసనసభ్యులు , పి ఏ సి చైర్మన్ అరెకపూడి గాంధీ స్వయంగా ప్రారంభించారు. ఈ రెండు రోజుల ప్రదర్శనకు వందల సంఖ్యలో సందర్శకులు హాజరై, అనంత్ డైమండ్స్ ప్రత్యేక డిజైన్లను, అధిక నాణ్యతను, కళాత్మక కారిగిరిని ఎంతో మెచ్చుకున్నారు. సాంప్రదాయ దేవాలయ నమూనాల నుంచి ఆధునిక డైమండ్ డిజైన్ల వరకు - ప్రతి డిజైన్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా అనేక మంది మహిళలు, పెళ్లికూతుళ్లు తమకిష్టమైన బ్రైడల్ జ్యువెలరీను ఎంచుకున్నారు. అందరూ మా కలెక్షన్‌ను ఎంతో ఇష్టపడి, ప్రశంసించారు. మరింత కలెక్షన్‌ను చూడాలనుకుంటున్న ప్రతి ఒక్కరిని మా అనంత్ డైమండ్స్ షోరూమ్ - జూబ్లీహిల్స్ రోడ్ నెం. 46-కు హృదయపూర్వకంగా ఆహ్వాని స్తున్నాం.మీ స్వప్నాల ఆభరణం ఇక్కడ మీకోసం ఎదురుచూస్తోంది!.

# భిక్కనూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

### ఉమ్మడి జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు






టైమ్స్ ఆఫ్ వార్త-బిక్కనూర్

బిక్కనూర్ మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రత్యేక అధికారి రాజీవ్ గాంధీ హనుమంతు, మరియు జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వన్,జిల్లా వైద్యాధికారి చంద్రశేఖర్ ,తనిఖీ చేశారు.ఆసుపత్రిలోని ఓపి ,మరియు ప్రసూతి మరియు రక్త నమూనా సేకరణ గది, ఫార్మసి, స్టోర్ రూమ్ , ఇన్ పేషెంట్ విభాగాలను పరిశీలించారు.ఆసుపత్రి మొత్తం ప్రాంగణాన్ని పరిశీలించిన అధికారులు వైద్యాధికారి డాక్టర్ ,హే మిమా,ఆరోగ్య విస్తరణాధికారి వెంకటరమణ , మరియువైద్య సిబ్బందిని ప్రశంసించారు.

# నిలిచిపోయిన మిషన్ భగీరథ నీటి సరఫరా..

### అకస్మాత్తుగా షార్ట్ సర్క్యూట్ తో కాలిన కేబుల్...

### తుంగతుర్తి నియోజకవర్గంలో 169 గ్రామాలకు రెండు రోజులు నీటి సరఫరా బంద్

### మిషన్ భగీరథ అధికారులు వెల్లడి...

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)




తుంగతుర్తి నియోజకవర్గం లోని 169 గ్రామాలకు రెండు రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా పూర్తిగా నిలిచిపోయింది దీనితో ప్రజలు ఇబ్బందుల గురవుతున్నారు. అయితే అధికార యంత్రాంగం మాత్రం నెలకొన్న సమస్యను సత్వరంగా పరిష్కరించే ప్రయత్నాలు చేస్తున్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయక గూడెం వద్ద పాలేరు జలాలు రిజర్వాయర్లో ఏర్పాటైన ఇంటెక్ వెల్ నుండి సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం చిల్పకుంట్ల మిషన్ భగీరథ నీటి శుద్ధి కేంద్రానికి నేటి సరఫరా జరుగుతుంటుంది. ఇక్కడి నుండి నియో జకవర్గంలోని నూతనకల్ మద్దిరాల తుంగతుర్తి నాగారం జాజిరెడ్డిగూడెం మండలాలలోని 169 ప్రాంతాలకు ఈ భగీరథ నీరు సరఫరా చేస్తున్నామని నేటిపారుదల అధికారులు అశోక్ (టైమ్స్ ఆఫ్ వార్త) ప్రతినిధితో మాట్లాడుతూ గత రెండు రోజుల క్రితం పాలేరు రిజర్వాయర్ వద్ద 200 మీటర్ల కరెంటు వైర్ కేబుల్ కాలిపోవడంతో రేపు సోమవారం వరకు నూతన కేబుల్ అక్కడి యంత్రాలకు అమర్చి భగీరథ నీటిని పలు మండలాల ప్రజలకు తొందరలోనే నీటిని అందిస్తామని భగీరథ నీటి అధికారి అశోక్ వెల్లడించారు.

# పోచారంలో నాగుల పుట్టను తవ్వేసిన గుర్తు తెలియని వ్యక్తులు...

టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

నాగులపుట్ట,పోచమ్మగుడిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు తవ్వేసి ధ్వంసం చేసిన ఘటన ఎడపల్లి మండలంలోని పోచారం గ్రామ శివారులో ఆదివారం వెలుగుచూసింది.గ్రామస్తులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి..గ్రామశివారులోని ఒమాజీ పల్లి వద్ద గల నాగుల పుట్టను,పోచమ్మ గుడిని కొందరు గుర్తు తెలియని వ్యక్తులు జేసీబీ లతో తవ్వేశారు.ఆదివారం ఉదయం అటుగా వెళ్లిన గ్రామస్తులు పుట్టను తవ్వేసిన ఆనవాళ్లు కనబడడంతో గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ సందర్బంగా గ్రామస్తులు మాట్లాడుతూ ప్రతీ యేట నాగుల పంచమి రోజున నాగేంద్రుని పుట్టలో పాలు పొసి ప్రత్యేక పూజలు చేసేందుకు తమ గ్రామ మహిళలు ఇదే స్థలంలో ఉన్న పుట్టదగ్గరికి వచ్చేవారని అయితే ఈ తవ్వకం వల్ల మంగళవారం నిర్వహించే నాగపంచమికి నాగేంద్రుని పుట్ట లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.పుట్టను తవ్వి పోచమ్మ గుడిని ధ్వంసం చేసిన వ్యక్తులు గుప్త నిధుల కోసం తవ్వారా లేక ధ్వంసం చేసేందుకు ఈ ఘటనకు ఒడిగట్టారా అనేది పోలీసులు తేల్చాలని డిమాండ్ చేశారు. ఘటన సమాచారం అందుకొన్న బోధన్ రూరల్ సీఐ విజయ్ బాబు, ఎడపల్లి ఎస్సైరమలు ఘటన స్థలానికి చేరుకొని వివరాలు సేకరించారు. ఘటనకు కారకులైన వారిని వెంటనే పట్టుకొంటామని పోలీసులు తెలిపారు.ఇందులో నీరడీ రవికుమార్, గ్రామ కమిటీ అధ్యక్షుడు అంజనీ కుమార్,కోశాధికారి కట్ట లక్ష్మయ్య,కోల విజయ్ చందర్, జక్కు చిట్టి బాబు, ముత్తన్న,యూత్ కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు అనిల్, ఇర్ఫాన్, ఫక్రుల్లా ఖాన్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఆటో కార్మిక సేవా సమితి మొదటి వార్షికోత్సవ వేడుకలు

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-



పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఆదివారం ఆటో కార్మిక సేవా సమితి మొదటి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పట్టణ ఎస్ఐ ఎస్ రాజశేఖర్, అదనపు ఎస్ఐ నూనె శ్రీనివాస్ లు హాజర య్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఆటో కార్మిక సేవ సమితి ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని నిర్వాహకులను కొనియాడారు. అనంతరం సంవత్సర కాలం గా సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలకు చేయూతన అందించిన దాతలను శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం పట్టణంలోని పలు నిరుపేద కుటుంబాలకు సేవ సమితి ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సేవాసమితి సభ్యులు పాల్గొన్నారు.

# జూరాలకు కొనసాగుతున్న వరద



కర్ణాటక జలాశయాల నుంచి జూరాల ప్రాజెక్టు జలాశయంలోకి ఆదివారం 1,08,000 క్యూసెక్కుల వరద చేరుతోంది. దీంతో డ్యామ్ అధికారులు 12 గేట్లను ఎత్తి దిగువకు నీటిని విడుదల చేశారు. స్పిల్ వే ద్వారా 81 వేల క్యూసెక్కులు బయటకు వెళ్తుండగా, విద్యుత్ ఉత్పత్తి ద్వారా 32,719 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. మొత్తంగా 1,16,962 క్యూసెక్కుల వరద బయటకు వెళ్తున్నది. కాగా, జూరాల డ్యామ్ పూర్తిస్థాయి నీటి మట్టం 318.518 మీటర్లు ఉ ండగా%ౌ% ప్రస్తుత నీటి మట్టం 317.650 మీటర్ల వద్ద ఉంది. మొత్తం నీటి నిల్వ సామర్థం 9.657 టిఎంసిలకు గాను ఇప్పుడు 7.933 టిఎంసిలు ఉన్నాయి.

since 2007
టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దిన పత్రిక
www.timesofvartha.com
జనరల్ న్యూస్
GENERAL NEWS
సోమవారం,
28-07-2025


# గుంతల రహదారి... ప్రమాదాల నిలయం...





టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఎడపల్లి మండలం శివారులో దూపల్లి గేట్ నుంచి రెంజల్, షాటాపూర్, కందకుర్తి మీదుగా వెళ్లే ప్రధాన రహదారి ప్రస్తుతం వాహనదారులకు పెద్ద సవాలుగా మారింది.ఈ రోడ్డుపై ఏర్పడిన భారీ గుంతలు, ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులకు ప్రాణసంకటంగా మారాయి.గుంతలను తప్పించుకునే ప్రయత్నంలో లేదా వాటిలో పడటంతో తరచుగా ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రమాదాల వలయం...

ప్రతిరోజూ పనులకు వెళ్లి రాత్రి పొద్దుపోయి తిరిగి వచ్చే ఉద్యోగులు,కూలీలు ఈ రోడ్డుపై ప్రయాణించడానికి భయపడుతున్నారు.చీకట్లో గుంతలు సరిగా కనిపించక తరచుగా ప్రమాదాల బారిన పడుతున్నామని వారు వాపోతున్నారు. ఈ రోడ్డు గుంతలమయంగా మారడంతో ద్విచక్ర వాహనాలతో పాటు ఇతర వాహనాలు కూడా తీవ్రంగా దెబ్బతింటున్నాయని వాహనదారులు చెబుతున్నారు.

## అధికారుల నిర్లక్ష్యంపై ఆగ్రహం...

రెంజల్ మండల ఎమ్మార్వో కార్యాలయానికి జిల్లా స్థాయి అధికారులు ఈ రోడ్డు మీదుగానే రాకపోకలు సాగిస్తున్నప్పటికీ, రోడ్డు దుస్థితిపై ఎవరూ పట్టించు కోవడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ నాయకులు, ప్రస్తుత అధికారులు తక్షణమే స్పందించి, రోడ్డుపై ఉన్న గుంతలను పూడ్చివేసి, రహదారిని మరమ్మత్తు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు.వాహనదారులు సురక్షితంగా ప్రయాణించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.ఈ సమస్యపై అధికారులు త్వరితగతిన స్పందించి, ప్రమాదాలను నివారించాలని ప్రజలు కోరుతున్నారు.

# కొత్త రేషన్ కార్డుల పంపిణీ





టైమ్స్ ఆఫ్ వార్త,మందమర్రి రూరల్:-

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త రేషన్ కార్డు పంపిణీలో బాగంగా పొన్నారంలో లబ్ది దారులకి రేషన్ కార్డులు ఇవ్వడం జరిగింది. అందులో ఎంపీడీఓ రాజేశ్వర్ జీపీ సెక్రటరీ హరీష్, డీలర్ బి.లింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, కారోబార్ భానుచందర్, కాంగ్రెస్ నాయకులు మాసు సంతోష్ కుమార్, పెంచాల రాజలింగు, నీలం ఆనంద్, కాపురపు సతీష్ , గోష్క వినయ్ కుమార్, నీలం రవి, సుధామల్ల శ్రీనివాస్ ,బేర నాగరాజ్ లబ్ధిదారులు గ్రామస్తులు

# నీళ్లు, నిధులు, నియామకాలు ఏమయ్యాయి?

మొదటి పేజీ తరువాయి)..



కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేశారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి సొంత జిల్లా మహబూబ్‌నగర్ గురుకులాల్లో 111మంది విద్యార్థులు కల్తీ ఆహారం తిని అస్వస్థతకు గురయ్యారని అన్నారు. తమ ఇంట్లో పిల్లలకు ఇలాంటి భోజనమే అందిస్తున్నారా అని ప్రశ్నించారు. తెలంగాణ రైజింగ్ అని చెప్పుకుంటున్న ప్రభుత్వం రైజింగ్ ఎందులో ఉందో చెప్పాలన్నారు. రాష్ట్రంలో ప్రతి గురుకులాన్ని సందర్శించి విద్యార్థుల సమస్యలపై సర్వే చేయాలని బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. భూపాలపల్లి నియోజకవర్గ ఇన్‌చార్జిగా గండ్ర వెంకట రమణారెడ్డి కొనసాగుతారని తెలిపారు. ఎలాంటి భేషజాలకు పోకుండా పాత, కొత్త అనే తేడా లేకుండా అందర్నీ కలుపుకొని పోవాలని రమణారెడ్డికి సూచించారు. కూర్చున్న చెట్టును నరుక్కోవద్దని, మాతృ సంస్థను కాపాడుకోవాలని కోరారు. పదేండ్ల బీఆర్ఎస్ పాలన, నేటి కాంగ్రెస్ పాలనపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. రానున్న స్థానిక ఎన్నికల్లో నియోజకవర్గంలో బీఆర్ఎస్ జెండా ఎగురవేయాలని పిలుపునిచ్చారు.

# ఘనంగా చేబ్రోలు లలిత్ జన్మదిన వేడుకలు

## ముఖ్యఅతిథిగా హాజరైన మల్లు నందిని విక్రమార్క

## కాంగ్రెస్ నాయకులు, కుటుంబ సభ్యుల సమక్షంలో కేక్ కటింగ్

టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్



మండల పరిధిలోని రావినూతల గ్రామవాసి చేబ్రోలు వెంకటేశ్వర్లు చేబ్రోలు రామ,మనుమడు చేబ్రోలు రంజిత్, రూప ల కుమారుడు చేబ్రోలు లలిత్ జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా అమ్మ ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క హాజరై కేక్ కటింగ్ చేసి శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ హెూదాల్లో ఉన్న కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.బి

# దమ్ముంటే చర్చకు రా..

మొదటి పేజీ తరువాయి)..



ముస్లింలను తొలగించి 42 శాతం రిజర్వేషన్లను పూర్తిగా బిసిలకు అమలు చేస్తేనే సంపూర్ణ మద్దతిచ్చి బిల్లు ఆమోదానికి కేంద్రాన్ని ఒప్పిస్తామని చెప్పారు. 50 శాతం రిజర్వేషన్ల గేట్లను బద్దలు కొట్టడం ద్వారా హిందుత్వాన్ని దెబ్బకొడతామంటూ మొన్న రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలను పత్రికల్లో చూసి హిందువులంటే ఎంత ద్వేషమో ఆయన మాటల్లోనే అర్థమవుతోందని అన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కోసమే పెద్దమ్మ గుడి కూల్చివేత

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో ముస్లిం ఓట్ల కోసమే పెద్దమ్మగుడి కూల్చివేత అని ఆరోపించారు. ప్రతి ఏటా బోనాల పండుగను నిర్వహించుకునే బంజారాహిల్స్ పెద్దమ్మ గుడిని అధికారులు కూల్చివేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. హిందువులంటే అంత చులకనా? తక్షణమే అధికారులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. త్వరలో జూ బ్లిహిల్స్ ఉప ఎన్నిక జరగబోతోంది కాబట్టి ఆ నియోజకవర్గంలో 30 శాతం ఓట్లున్న ఒక వర్గం వారిని సంతృప్తిపరిచేందుకు పెద్దమ్మ గుడిని కూల్చినట్లు అర్థమవుతోందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలి..లేనిపక్షంలో హిందువుల దమ్మేందో చూపిస్తామని హెచ్చరించారు.రాబోయే స్థానిక సంస్థల్లో కూడా బిజెపి అత్యధిక స్థానాలు గెలవబోతోందని జోస్యం చెప్పారు. ఎందుకంటే.. గ్రామాల్లో నిధులు ఎవరిస్తున్నారు? కేంద్రమే ఇస్తోంది కదా? మరి కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలకు ఎందుకు ఓట్లు వేయాలి? ప్రజలు ఆలోచించి తీర్పు ఇవ్వాలని కోరుతున్నామని అన్నారు.

# ఆగస్టులో 14 రోజులు బ్యాంకులకు సెలవు

వచ్చే నెల అంటే ఆగస్టులో వివిధ రాష్ట్రాలు, నగరాల్లో మొత్తం 14 రోజులు బ్యాంకులు మూసివేయనున్నారు. 5 ఆదివారాలు, రెండో, నాలుగో శనివారాలు కాకుండా వివిధ ప్రదేశాలలో 7 రోజులు బ్యాంకులకు సెలవులు ఉన్నాయి. అందువల్ల ఖాతాదారులు ఏమైనా బ్యాంకు పనులు ఉంటే సెలవులను గమనించి ముందు జాగ్రత్త వహించాలి. దేశంలోని చాలా ప్రాంతాల్లో ఆగస్టు 15 నుండి 17 వరకు వరుసగా 3 రోజులు బ్యాంకుల్లో ఎటువంటి కార్యకలాపాలు ఉండవు. ఆగస్టు 15న స్వాతంత్ర్య దినోత్సవం, ఆగస్టు 16న జన్మాష్టమి/కృష్ణ జయంతి, ఆగస్టు 17న ఆదివారం కారణంగా బ్యాంకులు మూసివేస్తారు. అస్సాంలో ఆగస్టు 23 నుండి 25 వరకు బ్యాంకుల్లో ఎటువంటి కార్యకలాపాలు ఉండవు. ఆన్‌లైన్ బ్యాంకింగ్ ద్వారా పని చేయవచ్చుబ్యాంకు సెలవులు ఉన్నప్పటికీ మీరు ఆన్‌లైన్ బ్యాంకింగ్, ఎటిఎం ద్వారా డబ్బు లావాదేవీలు చేయవచ్చు లేదా ఇతర పనులు చేసుకోవచ్చు. ఈ సౌకర్యాలు బ్యాంకు సెలవుల వల్ల ప్రభావితం కావు..

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ

టైమ్స్ ఆఫ్ వార్త-బోనకల్



సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మధిర వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ వట్టి కొండ రామకృష్ణ మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున, వైద్య, ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండి, ముందస్తు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ముఖ్యంగా దోమల ద్వారా వ్యాపించే వ్యాధులను అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.ఈ సీజన్ లో మలేరియా, డెంగ్యూ, చికెన్ గునియా వ్యా ధులు వ్యాపించే అవకాశం ఉన్నందున ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని వర్షాలు కురుస్తున్నందున, సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంది, కాబట్టి వైద్య సిబ్బంది అప్ర మత్తంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు. దోమల నివారణ అరికట్టడానికి తగిన చర్యలు తీసు కోవాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి అలాగే ప్రజలు కూడా వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, వేడి ఆహారాన్ని తీసుకోవాలని, నీటినిల్వలు లేకుండా చూసుకోవాలని గ్రామ ప్రజలను కోరారు.

# బీహార్ లో 64 లక్షల ఓటర్ల తొలగింపు

బీహార్ లో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ లో భాగంగా 64 లక్షల బోగస్ ఓటర్లను తొలగించడం ద్వారా ఎన్నికల జాబితా ప్రక్షాళన పూర్తయినట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. జూన్ 24 నుంచి జూలై 25 వరకూ నెల్లాళ్ల పాటు ఈ రివిజన్ చేపట్టారు. అక్టోబర్, నవంబర్ లలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు గతంలో 7.89 కోట్ల మంది తో ఉన్న ఓటర్ల జాబితా సర్ తర్వాత ప్రస్తుతం 7.23 కోట్ల మంది ఓటర్లతో ఉంది. జూన్ 24 నుంచి నెల్లాళ్ల పాటు భారీ నెల రోజుల స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియలో దాదాపు 64 లక్షలమంది బోగస్ ఓటర్లను తొలగించారు. దీంతో ఎన్నికల జాబితా ప్రక్షాళన పూర్తయినట్లు ఎన్నికల కమిషన్ వెల్లడించింది. బీహార్ లో 7.89 కోట్లు గా ఉన్న ఓటర్ల జాబితా నుంచి 64 లక్షల మంది ఓటర్ల పేర్లు తొలగించినట్లు తెలిపారు. తొలగించిన వారిలో చనిపోయినవారు, శాశ్వతంగా వలస వచ్చిన వారు, బహుళ ప్రదేశాలలో నమోదు చేసిన వారు,జాడ తెలియని వారు ఉన్నారని ఈసీ పేర్కొంది. సుమారు 22 లక్షల మంది ఓటర్లు మరణించగా, 35 లక్షల మంది శాశ్వతంగా వలసపోయారు. కొందరి జాడ తెలియలేదు. కాగా 7 లక్షల మంది ఇతర ప్రదేశాలలో ఓటర్లుగా నమోదయ్యారని ఈసీ వివరించింది. జాతీయ స్థాయిలో ఓటర్ల జాబితాల పూర్తి స్థాయి ప్రక్షాళనకు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ తప్పని సరి అని పేర్కొంది.

# బంగారం దొంగతనంలో మహిళ అరెస్ట్

## సూర్యాపేట టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు

## సూర్యాపేటలో 14 తులాల బంగారం స్వాధీనం

## సూర్యాపేట జిల్లా ఎస్పీ ఐపీఎస్ నరసింహ వెల్లడి

టైమ్స్ ఆఫ్ వార్త సూర్యాపేట జిల్లా ప్రతినిధి

(పోతరాజు వెంకన్న)




నగరంలోని ఓ జ్యువెలరీ షాపులో జరిగిన భారీ దొంగతన ఘటనలో పోలీసులకు కీలక సమాచారం లభించింది. ఈ కేసులో మంగళవారం ఓ మహిళను పట్టుకుని ఆమె వద్ద నుంచి 14 తులాల బంగారాన్ని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన మహిళ ఖమ్మం జిల్లాకు చెందిన మేకల యశోదగా పోలీసులు గుర్తించారు. జూలై 21న సాయంత్రం సూర్యాపేటలోని సాయి సంతోషి జ్యువెలరీలో అర్ధరాత్రి దొంగలు బాత్రూమ్ గోడకు రంధ్రం చేసి షాపులోకి ప్రవేశించి సుమారు 2.5 కేజీల బంగారం, నగదు అపహరించారు. యజమాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూ టౌన్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. పోలీసులు ప్రత్యేక బృందాలతో విచారణ చేపట్టి, మంగళవారం ఉదయం హైటెక్ బస్టాండ్‌లో అనుమానాస్పదంగా ఉన్న ఓ మహిళను పట్టుకున్నారు. తనిఖీలో ఆమె వద్ద 14 తులాల బంగారం లభ్యమైంది. విచారణలో ఆమె ఖమ్మం జిల్లా నాయుడుపేటకు చెందిన యశోద అని, ఈ దొంగతనానికి నేపాల్‌కు చెందిన ప్రకాష్ అనిల్ కుమార్ (ఎ-1), అమర్ భట్ (ఎ-6), జార[illegible]ండ్, ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఇతర ముగ్గురు దొంగలతో కలిసి ప్లాన్ చేసినట్టు ఒప్పుకుంది. ఈ ముఠా గతంలో కూడా ఖమ్మంలో దొంగతనాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. మే నెలలో సూర్యాపేట వచ్చి ఫాస్ట్ ఫుడ్ సెంటర్ పెడతామని నమ్మబలికి ఓ ఇంటిని అద్దెకు తీసుకుని అక్కడి నుంచి షాపు స్టడీ చేశారు. ముఠాలో ప్రధాన నిందితుడు ప్రకాష్ అనిల్ కుమార్ కాగా, ఇతనిపై ఖమ్మంలో ఇప్పటికే మూడు కేసులు ఉన్నట్టు ఎస్పీ నరసింహ తెలిపారు. పోలీసులు ఇప్పటివరకు 14 తులాల బంగారం స్వాధీనం చేసుకోగా, మిగతా నిందితుల కోసం గాలింపు కొనసాగుతోంది. జాతీయ సరిహద్దుల దాటి ఉన్న ముఠా నేపథ్యం కలిగిన ఈ దొంగతనం పోలీసులకు సవాల్‌గా మారింది. కేసు వివరాలను ఎస్పీ మీడియాకు వెల్లడించారు. ఆయన వెంట డీఎస్పీ ప్రసన్నకుమార్, సీఐ వెంకటయ్య, ఎస్సై శివతేజ ఉన్నారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** MANKALA DASU, H.NO, 3-8-289, Road No. 2 SURYODAYA COLONY , LB NAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor MANKALA DASU, RNI NO. **APTEL/2007/22828** CELL: 9705506999